Follow: @ANNTELUGU
11-01-2025
ANN తెలుగు
# మహా పత్రిక
శనివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 41 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో స్వర్ణ రథోత్సవం

**తిరుమల:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వర్ణ రథం పై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో ఊరేగించారు.

**టాప్ న్యూస్**

### కేటీఆర్‌పై కేసు నమోదు



- అనుమతి లేకుండానే ర్యాలీ
- కేసు నమోదు చేసిన బంజారాహిల్స్ పోలీసులు

02

### హరీశ్ రావుకు ఊరట



- ఈ నెల 28 దాకా అరెస్టు చేయొద్దు
- మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు

02

### ఏపీ ప్రజలకు మోదీ వెన్నుపోటు పొడిచారు



- హోదా ఇస్తామని మోసం చేశారు
- వైఎస్ షర్మిల ఎద్దేవా

05





## 26 తర్వాత జిల్లాలకొస్తా..
# ఆకస్మిక తనిఖీలు చేస్తా
### క్షేత్రస్థాయిలో మీరు పర్యటించాల్సిందే

- హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనలు ఎందుకు జరుగుతున్నాయి?
- నిర్లక్ష్యంగా ఉండేవారిపై చర్యలు తప్పవు
- మీరే మా అంబాసిడర్లు.. మీరు పనిచేస్తేనే ప్రభుత్వానికి పేరు
- కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మహా :** పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి తమ ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుందనే నమ్మకం, విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందన్నారు. జిల్లా కలెక్టర్లే ప్రభుత్వానికి అసలైన ప్రతినిధులని, ప్రభుత్వానికి మంచి పేరు రావాలన్నా గొప్ప పేరు రావాలన్నా కలెక్టర్లే నిర్ణయాత్మక పాత్రను పోషిస్తారని ముఖ్యమంత్రి అన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన సర్వేను విజయవంతంగా పూర్తి చేసినందుకు అన్ని జిల్లాల కలెక్టర్లను అభినందించారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, అమలు చేసే పథకాలన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని, వారి పని తీరే ప్రభుత్వ పని తీరుకు కొలమానమవుతుందన్నారు.


మిగతా 2లో

### ఆదివాసీలపై వరాల జల్లు

వివరాలు 2లో

**కేసీఆర్ వ్యూహం**

# వాట్ నెక్స్ట్?




### ఏం జరగబోతోంది? ఏం చేద్దాం?
ఎర్రవల్లి ఫామ్ హౌజ్‌లో.. కీలక నేతల మంత్రాంగం

**బీఆర్ఎస్ ముందున్న సవాళ్ళేంటి?** ప్రభుత్వదాడిని తట్టుకుంటూ.. ప్రభుత్వానికి సవాల్ విసరడమెలా? అన్న వ్యూహాలపై మాజీ ముఖ్యమంత్రి, గులాబీదళపతి కేసీఆర్ కీలకనేతలతో సమాలోచనలు జరిపారు. ఎసిబి విచారణ అనంతరం కేసీఆర్ తో ఫోన్ లో మాట్లాడిన కేటీఆర్ శుక్రవారం ఎర్రవెల్లి ఫామ్ హౌజ్ లో కలిశారు. మరోవైపు ఈడి, ఎసిబిలు ఐఎఎస్ అరవింద్ కుమార్ తో పాటు బిఎల్ఎన్ రెడ్డిలను విచారించారు. ఈనెల 16న కేటీఆర్ ఈడి ముందుకు వెళ్ళాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ దూకుడు ఎలా ఉంటుంది? ఈడి ఏం చేయబోతోంది? ఈ సమస్యలను ఎలా అధిగమించాలన్నదానిపై కేసీఆర్ తో కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కార్తీక్ రెడ్డి తదితరులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఇబ్బందులు తాత్కాలికమని, భవిష్యత్ మనదేనని భరోసానిచ్చారు. గతంలో కవిత అరెస్ట్ సమయంలో ఈడి, సిబిఐ నుండి బెయిల్ కోసం ఢిల్లీ న్యాయనిపుణులతో సంప్రదింపులు జరగ్గా, తాజా కేసు.. సెక్షన్లపై ఇప్పటికే మథనం చేశారు. మరోవైపు ఎసిబి చర్యలపైనా అప్రమత్తంగా ఉన్నారు. ఓవైపు కేసులు ఎదుర్కొంటూ, మరోవైపు క్యాడర్ లో ధైర్యం నింపుతూ.. ముందుకు సాగాలని నిర్ణయించారు. కేటీఆర్ ను అరెస్ట్ చేసినా, ధైర్యం సడలకుండా న్యాయస్థానాల్లో పోరాడాలని.. వీలైనంతవరకు అరెస్ట్ జరగకుండా న్యాయపోరాటం చేయాలని భావిస్తున్నారు. మరోవైపు రాజకీయ వ్యూహరచన కూడా చేస్తున్నారు. ఢిల్లీకి సంబంధించి న్యాయనిపుణులతో పాటు కీలక నేతలతో మంత్రాంగం చేస్తున్న కేసీఆర్ ఒక టీమ్ ను ఒకటి, రెండురోజుల్లో ఢిల్లీకి పంపనున్నట్లు తెలిసింది. దశాబ్దకాలంపాటు తిరుగులేని రాజకీయ అధికారం చెలాయించిన బిఆర్ఎస్ లోక్ సభ ఎన్నికల్లో ఒక్కస్థానం కూడా సంపాదించనప్పటికీ, క్షేత్రస్థాయిలో పట్టు కోల్పోలేదు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాన్ని నిరంతరం కొనసాగించాలని, సంక్రాంతికి కూడా భరోసానివ్వలేకపోయిన అంశాన్ని తీసుకెళ్ళాలని సూచించినట్లు తెలుస్తోంది. కేటీఆర్ విచారణ జరిగిన తీరును తెలుసుకున్న కేసీఆర్.. ఈ ప్రభుత్వం ఎలాంటి కేసులు పెట్టినా అదిరేది బెదిరేది లేదన్న విషయం తేల్చిచెప్పాలన్నారు. కేసును, విచారణను ఎదుర్కొన్న తీరును, ఈ సందర్భంగా క్యాడర్ చైతన్యాన్ని కేసీఆర్ అభినందించినట్లు తెలిసింది.

**- మహా, హైదరాబాద్**

| స్టాక్ మార్కెట్ | |
|---|---|
| సెన్సెక్స్ ↗ | 77,378.91 |
| నిఫ్టీ ↗ | 23,431.50 |

| బంగారం ధరలు | |
|---|---|
| 24 క్యారెట్ | 79,470 |
| 22 క్యారెట్ | 72,850 |
| సిల్వర్ (కేజీ) | 93,500 |

**ఈరోజు చికెన్ ధరలు**

| ₹ | చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|---|
| 1 కేజీ రిటైల్ ధర | 180 | 220 | 230 |
| హోల్ సేల్ ధర | 160 | 200 | 210 |

**ఈరోజు గుడ్డు ధరలు**

| ₹ | 1 పీస్ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 4.9 | 147 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 4.9 | 147 |
| రిటైల్ గుడ్డు ధర | 5.19 | 155.82 |

## గురువారం పరిశీలన...
# శుక్రవారం కూల్చివేతలు
### దూకుడు తగ్గని హైడ్రా.. విల్లాలపై విరుచుకుపడిన హైడ్రా బుల్డోజర్లు

**హైదరాబాద్, మహా :** అక్రమ నిర్మాణాలపై మరోసారి హైడ్రా విరుచుకుపడింది. తాజాగా మణికొండ నెక్నాంపూర్‌లో పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో అక్రమంగా 13 విల్లాల నిర్మాణం జరిగిందని హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలోనే శుక్రవారం రంగంలోకి దిగిన హైడ్రా బుల్డోజర్లు అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నాయి. ఆ ప్రాంతంలో ఇప్పటి వరకు 4 విల్లాలను హైడ్రా సిబ్బంది కూల్చివేశారు. నెక్నాంపూర్‌చెరువును స్థానికులు కబ్జా చేసిన విషయం హైడ్రా దృష్టికి వచ్చింది.

మిగతా 2లో



# అర్ధరాత్రి 99 రిజిస్ట్రేషన్‌లా?
### వైరా సబ్ రిజిస్ట్రార్‌కు మంత్రి పొంగులేటి ఫోన్
ఎల్‌ఆర్‌ఎస్ లేకుండా ఈ అక్రమాలేంటి? అంటూ ఆరా
విచారణకు ఆదేశించిన మంత్రి

**హైదరాబాద్, మహా:** కొత్త ఆర్వోఆర్2024 చట్టం గవర్నర్ ఆమోదం పొందినవేళ రాష్ట్రంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలాకా అయిన వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రాత్రికి రాత్రే 99 రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఎల్‌ఆర్‌ఎస్ లేకుండానే ఈ రిజిస్ట్రేషన్లు చేసినట్లుగా తెలుస్తోంది. విషయం కాస్త మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వద్దకు చేరింది. దీంతో ఆయన వైరా సబ్ రిజిస్ట్రార్‌కు డైరెక్ట్‌గా ఫోన్ చేసి సీరియస్ అయ్యారు.

మిగతా 2లో





### భూ బకాసురుడు
**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్**

- ప్రెస్‌మీట్‌లో ధ్వజమెత్తిన కాంగ్రెస్ నేత కంది శ్రీనివాస రెడ్డి
- దాదాపు 400 కోట్ల విలువైన భూమిని మింగేసిన పాయల్ శంకర్
- కబ్జాల్లో నెంబర్ వన్ ఎమ్మెల్యే శంకర్

06

# బీజేపీ దూకుడు
### తెలంగాణలో 3 స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గోదావరి అంజిరెడ్డి
టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా మల్కా కొమరయ్య, సరోత్తంరెడ్డి

వివరాలు 3లో

# బీజేపీ దూకుడు

## తెలంగాణలో 3 స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

### గ్రాడ్యుయెట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గోదావరి అంజిరెడ్డి

### టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా మల్కా కొమరయ్య, సరోత్తంరెడ్డి



**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న 3 ఎమ్మెల్సీ స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. టీచర్స్ ఎమ్మెల్సీ 2 స్థానాలు, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ 1 స్థానానికి.. మొత్తం ముగ్గురు అభ్యర్థులను ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరాలు వెల్లడించారు. నల్గొండఖమ్మంవరంగల్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సరోత్తంరెడ్డి, కరీంనగర్మెదక్ఆదిలాబాద్నిజామాబాద్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్కా కొమరయ్య, కరీంనగర్మెదక్ఆదిలాబాద్నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేర్లను కిషన్ రెడ్డి ప్రకటించారు. జాతీయ అధ్యక్షుడు నడ్డా ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించారు.

# 26 తర్వాత జిల్లాలకొస్తా..

# ఆకస్మిక తనిఖీలు చేస్తా

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్లు ఎప్పటికప్పుడు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు. కొంతమంది కలెక్టర్లు ఇప్పటికీ ఆఫీసుల్లోనే కూర్చొని పని చేయాలనుకుంటున్నారని, క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లాలని గతంలో చెప్పిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాలని అప్రమత్తం చేశారు. జనవరి 26 తరువాత జిల్లాలో పర్యటించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఆకస్మిక తనిఖీలు చేస్తానని, ప్రభుత్వ వ్యవస్థలో ఎక్కడ నిర్లక్ష్యం కనిపించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్ర స్థాయి అధికారులను కూడా అప్రమత్తం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా ఐఏఎస్ అధికారులతో పాటు ఐపీఎస్ అధికారులు కూడా నెలలో ఒక్కసారైనా బాలికల హాస్టల్స్ విజిట్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అక్కడే రాత్రి బస చేయాలని చెప్పారు. విద్యార్థుల అవసరాలను, ఏమైనా సమస్యలుంటే తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.

సచివాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్న సమావేశంలో రేవంత్ రెడ్డి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు, ఆయా పథకాలకు అవసరమైన వివరాల సేకరణ, లబ్దిదారుల జాబితాల తయారీపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలైనందున ఈ జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకలకు అత్యంత ప్రాధాన్యముందని, అదే రోజున నాలుగు అత్యంత ప్రతిష్టాత్మకమైన పథకాల అమలుకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు భరోసాను ఎకరానికి రూ.12 వేలకు పెంచటంతో పాటు, భూమి లేని నిరుపేద కూలీ కుటుంబాలకు రూ.12 వేల నగదు సాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తామన్నారు. ఏళ్లకేళ్లుగా రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డులతో పాటు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. చారిత్రాత్మకమైన ఈ పథకాలను సమర్థంగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ పథకాల అమలుకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డు సభల నిర్వహించాలని సూచించారు. ఈ పథకాల్లో లబ్ధిదారుల ఎంపికకు సేకరించిన వివరాలు, తయారు చేసిన జాబితాలను గ్రామసభల్లోనే వెల్లడించాలని ఆదేశించారు. గతంలో రైతు బంధు పేరిట భారీ ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం అయిందని, గత ప్రభుత్వం వ్యవసాయ యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయం అందించిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.



ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా చెల్లించాలని, అదే సమయంలో అనర్హులు ఒక్కరు కూడా లబ్ధి పొందకుండా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉందని అన్నారు. ప్రతి జిల్లాకు, ప్రతి మండలానికో నోడల్ ఆఫీసర్లను నియమించాలన్నారు. అధికారుల బృందాలు క్షేత్ర స్థాయికి వెళ్లి అనర్హులను గుర్తించాలని చెప్పారు. ఈ సందర్భంగా పలు జిల్లాల కలెక్టర్లు లేవనెత్తిన సందేహాలను ముఖ్యమంత్రి నివృత్తి చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా చెల్లించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వ్యవసాయానికి అక్కరకు రాని భూములను గుర్తించి, వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించాలన్నారు. రియల్ భూములు, లే అవుట్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టుల కు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములు ఈ అనర్హత జాబితాలోకి వస్తాయని వివరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులు, డీటీసీపీ లే అవుట్ రికార్డులు, సంబంధిత విభాగాల రికార్డుల్లో ఉన్న వివరాల ఆధారంగా ఈ జాబితాలను తయారు చేయాలన్నారు. విలేజ్ మ్యాప్ లతో పాటు అధికారులు ఫీల్డ్ కు వెళ్లి వీటిని ధ్రువీకరించుకొని వీటిని గ్రామ సభలో ప్రచురించాలని చెప్పారు. రైతులకు ఎలాంటి అనుమానాలు అపోహలకు తావు లేదని, పంట వేసినా, వేయకున్నా వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరం భూమికి రైతు భరోసా అందుతుందని సీఎం స్పష్టత ఇచ్చారు. భూమి లేని నిరుపేద ఉపాధి కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించినట్లు సీఎం చెప్పారు. ఆ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేల నగదు సాయం అందిస్తామన్నారు. ఏడాదిలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన భూమి లేని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు.

గతంలో ఉన్న అర్హత నిబంధనల ప్రకారమే రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. ఒక వ్యక్తికి ఒకే చోట రేషన్ కార్డు ఉండాలని, ఒకే వ్యక్తికి వేర్వేరు ప్రాంతాల్లో రేషన్ కార్డులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను సీఎం ఆదేశించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు లబ్ధిదారుల జాబితాలను కూడా గ్రామ సభల్లో వెల్లడించాలన్నారు. గూడు లేని నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ఇందిరమ్మ యాప్ ద్వారా గుర్తించిన 18.32 లక్షల మంది వివరాలను జిల్లాలకు పంపించామన్నారు. అందులో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. తొలి విడత నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేశామని, ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి జాబితాలను వెంటనే సిద్ధం చేయాలని చెప్పారు. జిల్లా ఇంచార్జ్ మంత్రుల ఆమోదంతో ఈ అర్హుల జాబితాను గ్రామ సభల్లో ప్రచురించాలన్నారు. ఈ నెల 11 నుంచి 15 లోగా ఈ పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని సీఎం సూచించారు. జిల్లా ఇన్ ఛార్జి మంత్రుల సారథ్యంలో అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, నోడల్ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలని ఆదేశించారు.

# కేటీఆర్‌పై కేసు నమోదు

## అనుమతి లేకుండానే ర్యాలీ

### కేసు నమోదు చేసిన బంజారాహిల్స్ పోలీసులు



**హైదరాబాద్, మహా :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు బంజారాహిల్స్ పోలీసులు షాక్ ఇచ్చారు. అనుమతి లేకుండా ర్యాలీ చేశారంటూ అందిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. గురువారం ఫార్ములాఈ కార్ రేస్ కేసులో భాగంగా ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను విచారించిన సంగతి తెలిసిందే. విచారణ అనంతరం ఎటువంటి అనుమతి లేకుండా ఏసీబీ కార్యాలయం నుంచి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వరకూ కేటీఆర్ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించడమే కాకుండా ట్రాఫిక్ సమస్యలు సృష్టించారంటూ ట్రాఫిక్ పోలీసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. కాగా, ఇప్పటికే ఫార్ములాఈ కార్ రేస్ కేసు మెడకు చుట్టుకుని కేటీఆర్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తాజాగా మరో కేసు నమోదు అవ్వడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు గురవుతున్నారు.

# ఏపీ ప్రజలకు మోదీ వెన్నుపోటు పొడిచారు

## హోదా ఇస్తామని మోసం చేశారు.. వైఎస్ షర్మిల ఎద్దేవా



**ఏపీ:** కేంద్రమంత్రి అమిత్ షాపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం విశాఖపట్నంలో జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ పోస్టర్‌ను రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ శ్రీ మాణిక్యం ఠాగూర్‌తో కలిసి వైఎస్ షర్మిల ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. 'బీఆర్ అంబేద్కర్ గురించి పార్లమెంటులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హేళనగా మాట్లాడారు. అంబేద్కర్ పేరును ఫ్యాషన్ అంటూ అవమానించారు. సభలో అంబేద్కర్ పేరు చెప్పగానే బీజేపీ ఎంపీలు నవ్వారు. ఆ విధంగా వ్యవహరించడం సరికాదు. భారత రాజ్యాంగం రాసింది అంబేద్కర్.. ఆయన రాసిన రాజ్యాంగం నేటికీ మనకు శాసనం. మన ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు. ప్రజలు సమానంగా, స్వేచ్ఛగా, సగౌరవంగా బతుకుతున్నారు అంటే రాజ్యాంగం కల్పించిన హక్కు వల్లే. బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో అంబేద్కర్ వెలుగులు నింపారు. అంటరానితనం నిర్మూలనపై అంబేద్కర్ జీవితకాలం పోరాటం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అంబేద్కర్ జపం చేస్తది. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ సభ్యులు రాజ్యాంగాన్ని హేళన చేస్తుంటే ఏపీకి చెందిన టీడీపీ, వైసీపీ, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉన్నారు. ఏపీ ప్రజలకు ప్రధాని మోదీ వెన్నుపోటు పొడిచారు. హోదా ఇస్తామని మోసం చేశారు. మొన్న మోదీ విశాఖ వచ్చినప్పుడు కనీసం విభజన హామీలపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. విశాఖ స్టీల్ మీద ఎటువంటి ప్రకటన చేయలేదు. ప్రైవేటీకరణపై కేంద్ర వైఖరేంటో చెప్పలేదు' అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గురువారం పరిశీలన... శుక్రవారం కూల్చివేతలు

(మొదటిపేజీ తరువాయి)

ఈ క్రమంలోనే హైడ్రా కమిషనర్‌రంగనాథ్ ఆదేశాలతో సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు. కూల్చివేతల సందర్భంగా పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఎఫ్ టీఎల్ పరిధిలో వున్నాయని గతంలో కొన్నిటిని కూల్చినట్లు ఇరిగేషన్, మున్సిపాలిటీ అధికారులు తనిఖీల సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు వివరించారు. మున్సిపాలిటీ, ఇరిగేషన్ నోటీసులు ఇచ్చినా పట్టించుకోకుండా నిర్మాణాలు కొనసాగడంతో కూల్చివేతలకు హైడ్రా కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఉదయం కూల్చివేతలు ప్రారంభించారు హైడ్రా అధికారులు. రెండు విల్లాలకు సంబంధించి కోర్టు ఉత్తర్వులు వుండడంతో కోర్టుకు సమాచారం యిచ్చి కూల్చివేతకు హైడ్రా చర్యలు తీసుకుంది. మొత్తం 13 విల్లాలు కాగా ఒక్కొక్కటి 400 గల విస్తీర్ణంలో ఒన్ ప్లస్ టూగా నిర్మాణంలో ఉన్నాయి. కాగా, చెరువులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ఏర్పడిన హైడ్రా ఇప్పటికే హైదరాబాద్ నగర పరిధిలోని పలుచోట్ల అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది తెలిసిందే. ఇటీవలే మాదాపూర్‌లో అక్రమంగా నిర్మిస్తున్న 5 అంతస్తుల భవనాన్ని కూల్చివేసింది. హైడ్రా ఏర్పాటైనప్పటి నుంచి అక్రమ నిర్మాణాలపై విరుచుకుపడుతోంది. ప్రభుత్వ ఆస్తులు, చెరువులను ఆక్రమించి అక్రమార్కులపై చర్యలు కూడా తీసుకుంటోంది. మరోవైపు, ఫిర్యాదులు వచ్చిన ప్రాంతాల్లో స్వయంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలిస్తున్నారు. ఆయా ప్రాంతాలలోని రెవెన్యూ, ఇరిగేషన్, తదితర విభాగాల అధికారులతో కలిసి మాట్లాడుతున్నారు. అక్రమ నిర్మాణాలని తేలితే కూల్చివేతలకు ఆదేశాలిస్తున్నారు.

# అర్ధరాత్రి 99 రిజిస్ట్రేషన్‌లా?

## వైరా సబ్ రిజిస్ట్రార్‌కు మంత్రి పొంగులేటి ఫోన్

### ఎల్ఆర్ఎస్ లేకుండా ఈ అక్రమాలేంటి? అంటూ ఆరా.. విచారణకు ఆదేశించిన మంత్రి

(మొదటిపేజీ తరువాయి)

ఎల్ఆర్ఎస్ లేకుండానే 99 రిజిస్ట్రేషన్లు ఎలా చేస్తారని ప్రశ్నించారు. గురువారం రాత్రి జరిగిన రిజిస్ట్రేషన్లపై విచారణ చేపట్టాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖను ఆయన ఆదేశించారు. అయితే, శుక్రవారం వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉద్యోగులు ఎవరూ విధులు హాజరుకాకపోడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

**నిబంధనలను తోసిపుచ్చి...**

కాగా, ఖమ్మం నగరపాలక సంస్థకు సరిహద్దుగా ఉండే వైరా పురపాలక సంఘంతోపాటు కొణిజర్ల మండలం పరిధిలో స్థిరాస్తి వెంచర్లు ఉన్నాయి. వీటిలో కొన్ని ఎల్ఆర్ఎస్ పథకానికి దరఖాస్తు చేసినవి ఉండగా అనుమతులు ఇంకా రాలేదు. అయినప్పటికీ క్రమబద్ధీకరణ అనుమతులు లేని ప్లాట్లకు సబ్ రిజిస్ట్రార్ ఏకంగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేయడం ప్రభుత్వ ఆదాయానికి గండి పడే విధంగా రిజిస్ట్రేషన్లు చేయడం చర్చనీయాంశమైంది. అయితే, ఖమ్మం వైరా ప్రధాన రహదారిలో స్థిరాస్తి వ్యాపారానికి మంచి డిమాండ్ ఉంది. కొణిజర్ల మండలంలో తనికెళ్ల అమ్మపాలెం తదితర ప్రాంతాల్లోనూ వెంచర్లు వెలిశాయి. వైరా, కొణిజర్ల మండలాల్లో కొన్ని వెంచర్లు సరైన నిబంధనలు పాటించడంలేదన్న ఆరోపణలున్నాయి. నిబంధనలు



ఉల్లంఘించి లావాదేవీలు అనుమతి లేని లేఅవుట్లలోని స్థలాల రిజిస్ట్రేషన్లు చేయకుండా ప్రభుత్వం పలు నిబంధనలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అనుమతి లేకుండా ఉన్న లేఅవుట్ల క్రమబద్ధీకరణ కూడా పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల దరఖాస్తులు పరిశీలనలో ఉండగా ఇప్పటివరకు 4.50 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేశారు. పట్టణ ప్రణాళికకు అనుగుణంగా ఉన్నవి, డీటీసీపీ, రెరా తదితర అనుమతులు పొందిన స్థిరాస్తులకు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. అయితే, వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు మాత్రం నిబంధనలను తోసిపుచ్చి.. ఎల్ఆర్ఎస్ లేనివాటికి గుట్టుగా రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలున్నాయి.

**విచారణకు ఆదేశాలు జారీ**

ఈ వ్యవహారంపై రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి జరిగిన రిజిస్ట్రేషన్లు, నిబంధనల ఉల్లంఘనపై శాఖ ఉన్నతాధికారులను ఆరా తీసిన అనంతరం వైరా సబ్ రిజిస్ట్రార్ కు ఫోన్ చేసి తీవ్రంగా మండిపడినట్లు స్థానికులు తెలిపారు. మరోవైపు మంత్రి.. శాఖలో ప్రక్షాళన ప్రారంభించి ఇప్పటికే దిగువ స్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు బదిలీలు పూర్తి చేశారు. ఎక్కువ కాలం ఒకేచోట పనిచేసినవారిని బదిలీ చేశారు. ఆధునిక సాంకేతికతతో పారదర్శక సేవలు అందించేందుకు ఇటీవల చర్యలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఇలా జరగడంపై మంత్రి.. అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రాత్రిపూట జరిగిన రిజిస్ట్రేషన్లపై స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. ఎల్ ఆర్ఆఎస్ అనుమతులు లేకుండా ఏ విధంగా రిజిస్ట్రేషన్లు చేశారు.. ఎలా నిబంధనలు ఉల్లంఘించారు..? తదితర అంశాలపై విచారణ జరిపి నివేదిక అందించాలని డీఐజీ(డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్)ని శాఖ కార్యదర్శి, కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్ ఆదేశించారు.

# హరీశ్ రావుకు ఊరట

## ఈ నెల 28 దాకా అరెస్టు చేయొద్దు..

### మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు



**హైదరాబాద్, మహా:** ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావును అరెస్టు చేయవద్దన్న మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టును పొడిగించింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు నమోదైన కేసుపై తాజాగా హైకోర్టు విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయాలని చక్రధర్ గౌడ్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు హరీశ్‌రావును అరెస్టు చేయవద్దనే ఉత్తర్వులను పొడిగించింది. హరీశ్‌రావు మంత్రిగా ఉన్న సమయంలో తన ఫోన్ ట్యాపింగ్ చేశారని, తనపై బెదిరింపులకు పాల్పడ్డారని గత నెల 1వ తేదీన సిద్దిపేటకు చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారి, కాంగ్రెస్ నేత గాదగోని చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో 120(బీ), 386, 409, 506ఆర్/డబ్ల్యూ, 34ఐపీసీ, 66 ఐటీ యాక్ట్ ప్రకారం హరీశ్‌రావుపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని, తనను అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలని హరీశ్‌రావు అప్పట్లో హైకోర్టును ఆశ్రయించారు. హరీశ్‌రావు పిటిషన్‌పై గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఆయన్ను అరెస్టు చేయరాదని పోలీసులను ఆదేశించింది. హరీశ్‌రావుపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోరాదని కూడా పంజాగుట్ట పోలీసులకు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. హరీశ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు జారీచేసింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆయనను ఆదేశించింది.

# ఆరిక్ట్ ఇన్నోవేషన్ హబ్‌తో 300 కొత్త ఉద్యోగాలు

## మంత్రి శ్రీధర్ బాబు

**మహా:** నూతన ఆవిష్కరణల ప్రపంచ కేంద్రంగా, అంకుర సంస్థల చిరునామాగా తెలంగాణా దూసుకుపోతోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. నెదర్లాండ్స్ కు చెందిన ఆరిక్ట్ సంస్థ రాయదుర్గంలో ఏర్పాటు చేసిన గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ ను ప్రారంభించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఆరిక్ట్ నూతన ఫెసిలిటీ వల్ల 300 మందికి కొత్తగా ఉద్యోగాలు దొరుకుతాయని ఆయన అన్నారు. గడచిన రెండు దశాబ్దాల కాలంలో ఐటీ రంగం సాధించిన విప్లవాత్మక వృద్ధి వల్ల రాష్ట్ర జిడిపి, తలసరి ఆదాయం జాతీయ సరాసరిని మించిపోయిందని శ్రీధర్ బాబు తెలిపారు. "ఐటీ వార్షిక ఎగుమతులు 30 బిలియన్ డాలర్లకు చేరకున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 6,000 అంకుర సంస్థలు ఏర్పాటయ్యాయి. చిన్న, మధ్య తరహా సాఫ్ట్ వేర్ సంస్థలు 1500 దాకా ఉన్నాయి. ప్రఖ్యాత సంస్థలు గ్లోబల్ సామర్థ కేంద్రాలు (జిసిసి) నెలకొల్పేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ అనుకూల



పరిస్థితుల వల్ల ప్రతిభావంతులైన యువతకు ఉపాధి అవకాశాలు బాగా మెరుగవుతున్నాయి. పరిశ్రమలకు నైపుణ్యమున్న మానవ వనరులు అవసరం. ప్రభుత్వం ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో నైపుణ్యమున్న మానవ వనరులకు కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణ నిలవబోతుంది. 'సుపరిపాలన అంటే మెరుగైన పౌర సేవలు ప్రజల ముంగిటకు చేర్చడం. ఈ అంశంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ ముందు వరుసలో ఉంది. ఎప్పటికప్పుడు ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన పౌర సేవలను అందిస్తున్నాం. ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలనుకునే కంపెనీలను మనస్ఫూర్తిగా మాతో కలిసి పనిచేసేందుకు ఆహ్వానిస్తున్నాం' అని అన్నారు. 'హైదరాబాద్ అంటే టాలెంట్ సిటీ. టెక్ సిటీ. ఇన్నోవేషన్ సిటీ. స్టార్టప్స్ కు కేరాఫ్ అడ్రస్.. ఒక్క సాఫ్ట్ వేర్ రంగంలోనే కాదు ఫార్మా, బయోటెక్ తదితర రంగాల్లోనూ అనేక పరిశ్రమలున్నాయి. అన్ని రకాల పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, మానవ వనరులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. 'రోజుకో కొత్త టెక్నాలజీ అందుబాటులోకి వస్తుంది. దానితో పాటే సవాళ్లు కూడా వస్తున్నాయి. వాటిపై కూడా ఆవిష్కర్తలు దృష్టి సారించాల్సిన అవసరముంది. ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చి దిద్దుతున్నాం' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరిక్ట్ సీఈవో రూపేష్‌కుమార్, రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి సలహాదారు సాయి కృష్ణ, తెలంగాణ ఐటీ వ్యూహకర్త శ్రీకాంత్ లంక తదితరులు పాల్గొన్నారు.

## చైనా ప్లస్ సిటీగా ఫ్యూచర్ సిటీ

### ఫ్యూచర్ ప్లాన్ పై రేవంత్ వ్యూహం

**సీఐఐ సదస్సులో ఆవిష్కరణ**

**పారిశ్రామిక వేత్తలు కలిసి రావాలన్న సీఎం**



**హైదరాబాద్, మహా :** చైనాకు ప్లస్ సిటీగా తెలంగాణను మార్చాలన్న సంకల్పంతో ఫోర్త్ సిటీని ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ఫోర్త్ సిటీ భవిష్యత్ ను ఆవిష్కరించారు. తద్వారా పారిశ్రామిక వేత్తలకు భరోసా ఇచ్చారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ, భవిష్యత్ లో భాగస్వాములు అయ్యేందుకు కలిసి రావాలని ఆహ్వానించారు. ప్రపంచంలో హైదరాబాద్‌ను చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని, ఆ కోణంలో తీసుకుంటున్న చర్యల్లో ఒకటి ఫోర్త్ సిటీ అని పేర్కొన్నారు. దేశంలోనే గొప్ప నగరంగా ఫ్యూచర్ సిటీ నిలుస్తుందని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేసారు. ఫ్యూచర్ సిటీ కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ, ప్రపంచంలో హైదరాబాద్‌ను చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్ , దుబాయ్ వంటి నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని ఆసక్తికర విశ్లేషణ చేసారు. ఈ నగరంలో సేవారంగం మాత్రమే ఉంటుందని వెల్లడించారు. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించామని, ఫ్యూచర్ సిటీ కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. కొత్తగా ఆర్టీసీలోకి 3,200 ఈవీ బస్సులను తీసుకువస్తున్నామని రేవంత్ పేర్కొన్నారు. దేశంలోనే ఎలక్ట్రిక్ వాహనాలు అత్యంత వేగంగా తెలంగాణలో అమ్ముడవుతున్నాయని వివరించారు. రాష్ట్రం ఏర్పడి దశాబ్దం గడుస్తోందని తమకు రాష్ట్ర భవిష్యత్ పై ఒక విజన్ ఉందని వెల్లడించారు. అదే తెలంగాణ రైజింగ్ అని ఉద్ఘాటించారు. ప్రకృతి విపత్తులను ఎదుర్కొవడానికి హైదరాబాద్ సిద్ధమవుతోందని వివరించారు. వరదలు లేని నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలనుకుంటున్నామని చెప్పారు. మూసీ పునరుజ్జీవనంతో దాదాపు 55 కిలోమీటర్ల వరకు తాగునీటితో ప్రవహించేలా చేయనున్నామని చెప్పారు. 2050 సంవత్సరానికి అవసరమయ్యే తాగునీటి అవసరాలకు కావాల్సిన కార్యాచరణను ఇప్పటి నుంచే ప్రారంభించామని వివరించారు.

రీజినల్ రింగ్ రోడ్ ప్రణాళికల దశలో ఉందని తెలిపారు. 360 కి.మీ పొడవు రీజినల్ రింగ్ రోడ్‌ను నిర్మిస్తున్నామని.. దాని చుట్టూ రీజినల్ రింగ్ రైల్వేను ప్లాన్ చేస్తున్నామని వివరించారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ లను అనుసంధానించే రేడియల్ రోడ్లు కూడా నిర్మించబోతున్నామని ప్రకటించారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఈవీలు, సోలార్ వంటి పరిశ్రమలను ఇక్కడ ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. స్కిల్స్, ఉద్యోగాల కల్పనపై ప్రధానంగా దృష్టి సారించామని అన్నారు. అవుటర్ రింగ్ రోడ్ బయట ఉన్న గ్రామీణ తెలంగాణలో వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయం, కోల్డ్ స్టోరేజీలు, గిడ్డంగుల వంటిపైన దృష్టి పెడతామని చెప్పారు. ఏపీలోని బందర్ ఓడరేవుతో అనుసంధానం చేస్తూ ప్రత్యేక రహదారితో పాటు రైల్వే కనెక్షన్ ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు. మన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందాలని, మార్కెట్లు స్వేచ్ఛగా పని చేయాలని తాము కోరుకుంటున్నామని తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు తమతో కలిసి రావాలని కోరారు.

# ఆదివాసీలపై వరాల జల్లు

### అధికారికంగా కొమురం భీం జయంతి, వర్ధంతి

**ఆదివాసీలపై పెట్టిన ఉద్యమ కేసులు ఎత్తివేత**

**ఆదివాసీ విద్యార్థులకు వంద శాతం ఓవర్‌షిప్ స్కాలర్‌షిప్‌లు**

**ప్రతి నాలుగు నెలలకోసారి నాయకులతో సమావేశం**

**ఆదివాసీ సంఘాలు, నాయకులతో సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి**

**గోండీ భాషలో బోధనపై సమగ్ర నివేదికకు ఆదేశం**

**సాగుకు ఉచితంగా సోలార్ పంపు సెట్లు**



**హైదరాబాద్, మహా :** ఆదివాసీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. ఆదివాసీ యోధుడు కొమురం భీం జయంతి, వర్ధంతిని అధికారికంగా (స్టేట్ ఫంక్షన్‌గా) నిర్వహిస్తామని ప్రకటించారు. ఇందుకు సంబంధించి వెంటనే ఉత్తర్వుల జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆదివాసీ సంఘాలు, నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తమ ప్రాంతాల్లో రవాణా, సాగు, తాగునీటి సరఫరా, తమపై నమోదైన, నమోదవుతున్న కేసులు, విద్యా, ఉద్యోగ, ఆర్థిక సమస్యలను ఆదివాసీ నాయకులు ముఖ్యమంత్రికి సోదాహరణంగా వివరించారు. ప్రతి సమస్యను సావధానంగా విన్న ముఖ్యమంత్రి వారు లేవనెత్తిన పలు సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపారు. మరికొన్నింటి పరిష్కారానికి సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

ఇది తొలి సమావేశం మాత్రమేనని, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి సమావేశమవుదామని ఆదివాసీ నాయకులకు సీఎం తెలిపారు. ఏడాదికి మూడు సార్లు జరిగే సమావేశాల్లో గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, రాబోయే కాలంలో పరిష్కరించుకోవాల్సిన అంశాలపై చర్చిస్తామని ఆదివాసీ నాయకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసానిచ్చారు. సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళనలకు దిగొద్దని సీఎం సూచించారు. ఆందోళనల ఫలితంగా యువకులపై కేసులు నమోదైతే భవిష్యత్‌లో అవి వారి ఉద్యోగ అవకాశాలకు గండిపెడతాయని సీఎం వివరించారు. ఆదివాసీలపై ఉద్యమాల సమయంలో పెట్టిన కేసులు ఎత్తివేస్తామని, ఈ విషయంలో అవసరమైతే శాసనసభలో చర్చపెట్టి తీర్మానం చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తాను పీసీసీ అధ్యక్షుడైన తర్వాత తొలి సమావేశం ఇంద్రవెల్లిలోనే పెట్టానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. నాటి సమావేశంలో తన దృష్టికి వచ్చిన ఇంద్రవెల్లి అమరుల స్మృతివనం ఏర్పాటు, అమరుల కుటుంబాలకు ఇళ్ల మంజూరు వంటి వాటిని అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేశామని సీఎం తెలిపారు. రాజకీయాలపరంగా ఆదివాసీలకు అన్యాయం చోటు చేసుకుండా చూస్తున్నామని, సీతక్కను ఆదిలాబాద్ జిల్లాకు ఇన్‌ఛార్జిగా మంత్రిగా పెట్టామని ముఖ్యమంత్రి అన్నారు.

**ఆదివాసీ విద్యార్థులకు ప్రత్యేక స్టడీ సర్కిల్**

ఆదివాసీ విద్యార్థుల విద్యా, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇందులో భాగంగా ఆదివాసీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. స్టడీ సర్కిల్‌కు అవసరమైన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ఆదివాసీ విద్యార్థులందరికీ ఓవర్‌షిప్ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆ దరఖాస్తుల వివరాలను వెంటనే మంత్రి సీతక్కకు అందజేయాలని సీఎం ఆదివాసీ నాయకులకు సూచించారు. విద్యార్థులకు గోండీ భాషలో ప్రాథమిక విద్యను బోధించడానికి అవసరమైన ప్రణాళికపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉట్నూరు, భద్రాచలంలోని ట్రైబల్ బీఈడీ కళాశాలల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆదివాసీ విద్యార్థులకు స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని, వారికి వసతి కల్పిస్తామని సీఎం తెలిపారు. ఏజెన్సీలోని ఐటీఐలను ఏటీసీలుగా మార్చుతున్నామని, వాటిలో ఆదివాసీ విద్యార్థులు చేరేలా ఆదివాసీ పెద్దలు, విద్యావంతులు ప్రోత్సహించాలని సీఎం సూచించారు.

**ఆర్థికాభివృద్ధిపై దృష్టి పెడతాం**

ఆదివాసీల ఆర్థికాభివృద్ధికి అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేల కోటా కింద ఇచ్చే ఇళ్లతో సంబంధం లేకుండా ఆదివాసులకు సీఎం కోటా కింద ప్రత్యేకంగా ఇళ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. జనాభా ప్రాతిపదికన ఈ ఇళ్లు ఇచ్చేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. నాన్ ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీలకు ఇళ్లు కేటాయిస్తామని సీఎం తెలిపారు. ఆదివాసీ రైతులకు ఉచితంగా సోలార్ మోటార్లు (వంద శాతం రాయితీ) అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందిర జలప్రభ కింద ఉచితంగా బోర్లు వేసే అంశంపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సీఎం అధికారులకు సూచించారు. ఉచితంగా సోలార్ పంపు సెట్లతో పాటు ఇళ్లకు సోలార్ ద్వారా విద్యుత్ అందించేందుకు ప్రయత్నిస్తామని సీఎం చెప్పారు. ఆదివాసీ గూడేల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఐటీడీఏల పరిధిలో వెంటనే స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

**కేస్లాపూర్ జాతరకు నిధులు**

కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివాసీలకు ఎంతో కీలకమైన రాయి సెంటర్లకు భవనాల నిర్మాణం చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాయి సెంటర్ల నిర్మాణం, అందుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలు, ఎన్ని భవనాలు అవసరమనే దానిపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆయా భవనాలు ఎలా ఉండాలనే దానిపై పంచాయతీరాజ్ శాఖ నుంచి నమూనాలు తయారు చేయించాలని మంత్రి సీతక్కకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పొగ మంచు ప్రభావం

### ఘోర రోడ్డు ప్రమాదం

**ఆగి ఉన్న ఇసుక లారీని ఢీ కొట్టిన ప్రవేట్ ట్రావెల్ బస్సు ఐదుగురు కూలీలు మృతి**



**సూర్యాపేట మహా :** రోడ్డుపై ఆగి ఉన్న ఇసుక లారీని పొగ మంచుతో రోడ్డు కనిపించక ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు లారీని ఢీకొట్టడంతో ఐదుగురు ఒడిశా కూలీలు మృతి చెందారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లాలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. ఒడిశా నుంచి హైదరాబాద్ వస్తున్న ప్రైవేట్ బస్సు సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఐలాపురం వద్ద ఆగి ఉన్న ఇసుక లారీని ఢీ కొట్టింది.ఈ ఘటనలో ఒడిశాకు చెందిన ఐదుగురు వలస కూలీలు మృతి చెందారు..ఘటనా స్థలంలోనే నలుగురు మృతి చెందగా, ఆస్పత్రి లో చికిత్స పొందుతూ మరొకరు చనిపోయారు. మరో 17 మందికి గాయాలయ్యాయి. బస్సులో మొత్తం 32 మంది ప్రయాణికులు ఉన్నారు.



**వైకుంఠ ఏకాదశి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు విజయా రమణారావు, మధుసూదన్ రెడ్డి, జీఎంఆర్, కరీంనగర్ గ్రంథాలయ అభివఈద్ధి సంస్థ చైర్మన్ సత్తుమల్లేష్ తదితరులు**



EDITORIAL ఎడిటోరియల్

# ఉచితాల రాజకీయం

దేశంలో ఉచితపథకాల రాజకీయమే రాజ్యమేలుతోంది. ఢిల్లీ ఎన్నికల వేళ మరోసారి ఉచిత పథకాల జాతర కొనసాగుతోంది. అన్ని రాజకీయ పక్షాలు పోటాపోటీగా ఉచిత పథకాలు ఊదరగొడుతున్నాయి. హస్తిన ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో అసలు ప్రజా సమస్యలు తెరమరుగు అవుతున్నాయి. ఢిల్లీలోని ప్రమాదకర కాలుష్యం, శాంతిభద్రతల అంశం, మహిళలపై నేరాలు, మహా నగరంలోని మౌలిక వసతుల లేమి వంటి అంశాలన్నీ చర్చకు నోచుకోవడం లేదు. అసలు ఇండియాలో ఉచిత పథకాలను ప్రకటించి అధికారం కొల్లగొట్టడంలో, ప్రజలను ఆకర్షించడంలో ఆప్, బిఆర్ఎస్ ది ముందున్నాయి. వరుస పరాజయాల తర్వాత వీటిని అధ్యయనం చేసి గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ రంగంలోకి దిగి కర్నాటకలో సక్సెస్ అయింది. ఆ తర్వాత తెలంగాణలోనూ అదే ఫార్ములాతో విజయం సాధించింది. తాజాగా మహారాష్ట్ర ఎన్నికల్లో అనేకపార్టీలు కలిసినా చివరకు మహాయుతికి విజయం కట్టబెట్టింది ఉచిత పథకమే. ఉచితాలు అనుచితాలైనా ఉత్తమ పథకమేనని రాజకీయపక్షాలు, ప్రజలు భావిస్తున్నారు. ఫలితంగా అందరిదీ ఉచితదారే. మునుపెన్నడూ లేని విధంగా ఈసారి ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఉచిత హామీలను నమ్ముకొని ఎన్నికల క్షేత్రంలోకి దూకింది. లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీలోని అన్ని సీట్లను బీజేపీ కైవసం చేసుకుంది. బలంగా ఉన్న బీజేపీని ఢీకొనాలంటే ఉచిత హామీలు మించిన మరో మార్గం ఆప్‌నకు కనిపించడం లేదు. ఆప్ అగ్రనేతలపై అవినీతి కేసుల మరక పడింది. కేంద్ర ప్రభుత్వం వేధింపుల్లో భాగంగానే ఆ కేసులు అని చెబుతూనే, ఉచితహామీలతో ప్రజలకు చేరువయ్యేందుకు అరవింద్ కేజ్రీవాల్ జట్టు యత్నిస్తోంది.







ఈ క్రమంలో పలు కీలక ఉచితహామీలను కేజ్రీవాల్ ప్రకటించారు.

అపార్ట్‌మెంట్లు, కాలనీల్లోని ప్రజలను ఆకట్టుకునేలా ఒక స్కీంను ఆయన అనౌన్స్ చేశారు. సెక్యూరిటీ గార్డులను నియమించుకునేందుకు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లకు ఆర్థిక సాయం అందిస్తామని ఆప్ అధినేత తెలిపారు. ఉచితంగా విద్యుత్, విద్య, నీటి వసతి, వైద్య సేవలు, మహిళలకు ప్రజారవాణా వంటి అంశాలను ప్రజలకు వివరించేందుకు 'రేవ్డీ పర్ చర్చా' ప్రచార కార్యక్రమాన్ని ఆప్ నిర్వహిస్తోంది. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళకు ప్రతినెలా రూ.2,100 అందించే ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజనను కేజ్రీవాల్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో సీనియర్ సిటిజెన్లకు ఉచిత వైద్యాన్ని అందించే సంజీవని యోజనను ఆయన ప్రకటించారు. ఇక కాంగ్రెస్ కూడా ఇదే పంథాలో హామీల జల్లు కురిపిస్తోంది. తాము అధికారంలోకి వస్తే మహిళలకు ప్రతినెలా రూ.2,500 చొప్పున అందిస్తామని అంటోంది. ఇందుకోసం 'ప్యారీ దీదీ యోజన'ను అమలు చేస్తామని చెబుతోంది. దీంతో పాటు జీవన్ రక్షా యోజన ద్వారా రూ.25 లక్షల దాకా బీమా కవరేజీని కల్పిస్తామని హస్తం పార్టీ వెల్లడించింది. ఇక బిజెపిదీ ఇదే దారి. తాము ఎన్నికల్లో గెలిస్తే ఉచిత పథకాలను కొనసాగిస్తామని చెబుతున్నారు.

అయితే ఈ సంక్షేమ పథకాల ముసుగులో కుంభకోణాలకు పాల్పడిన వాళ్ల భరతం పడతామన్నారు. ఈ ఎన్నికల్లో నెలకొన్న హోరాహోరీ పోటీ వల్లే ఉచిత సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని మోడీ చెప్పారు. ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలనే పట్టుదలతో ఉన్న రాజకీయ పార్టీలు ఉచిత హామీలతో ప్రజలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డాయి. త్వరలోనే బీజేపీ తమ మేనిఫెస్టోను విడుదల చేయనుంది. అందులోనూ పలు ఉచిత హామీల ప్రస్తావన ఉంటుందని తెలిసింది. ప్రతినెలా 300 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం వంటి హామీలు బీజేపీ మేనిఫెస్టోలో ఉండనున్నాయి. వాస్తవానికి ఢిల్లీలో సమస్యలు కోకొల్లలు. కాలుష్యభూతంతో ఢిల్లీ నగరం నివాసయోగ్యంగా లేదన్న ఆవేదన అందరిలోనూ ఉంది. ఢిల్లీలో కాలుష్య సమస్య కొరకరాని కొయ్యగా మిగిలింది. దీనివల్ల హస్తిన ప్రజల ఆరోగ్యాలకు పెనుముప్పు పొంచి ఉంది. 2024 సంవత్సరం నవంబరులో ఢిల్లీలో గాలి నాణ్యతా సూచి 490 పాయింట్లకు పడిపోయింది. దీనికి పరిష్కారాన్ని సూచించే మార్గాన్ని ఏ ఒక్క పార్టీ కూడా చూపించడం లేదు. ఢిల్లీకి ప్రధాన జలవనరుగా ఉన్న యమునా నదిలో అమోనియా అధిక మోతాదులో ఉంది. ఆ నీటిని శుద్ధి చేసే ప్లాంట్ల సామర్థ్యం అంతంత మాత్రమే ఉంది. ఫలితంగా ఢిల్లీ పరిధిలోని అన్ని ప్రాంతాలకు సరిపడా నీటి పంపిణీ జరగడం లేదు. గత వర్షాకాలంలో భారీ వర్షాలకు ఢిల్లీ జలమయం అయింది. ఎన్నో ప్రాంతాలు వరద గుప్పిట్లో చిక్కుకున్నాయి. పలుచోట్ల ఓపెన్ నాలాలు, డ్రైనేజీల్లో పడి ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అధ్వానంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థని బాగు చేయించడంపై రాజకీయ పార్టీలు ఊసెత్తడం లేదు. ఢిల్లీ పరిధిలో మహిళలపై దాడులు, లైంగిక వేధింపుల ఘటనలు పెరిగాయి. శాంతిభద్రతలను నియంత్రణలో ఉంచే ప్రణాళికలను రాజకీయ పార్టీలు ప్రకటించడం లేదు. ఇలా సమస్యలు అనేకం ఉన్నా.. ఢిల్లీ భవితను మార్చే ప్రణాళికలు కాకుండా ఉచితాలతోనే విజయతీరం చేరాలని రాజకీయ పక్షాలు భావిస్తుండడం విషాదమే.

## రష్యాను అధిగమించనున్న అమెరికా



కెనడా అమెరికాలో విలీనమైతేనే మెరుగంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు చివరకు కెనడా ప్రధాని ట్రూడో రాజీనామాకు దారి తీయగా, ప్రపంచ వ్యాప్తంగా లాభనష్టాలపై కలిగే మార్పులపై ఎడాపెడా చర్చలు, విశ్లేషణలు జరుగుతున్నాయి. కెనడా అమెరికాలో 51వ రాష్ట్రంగా విలీనమైతే ఏం జరుగుతుందో రాజకీయ నిపుణులు ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తున్నారు. కెనడా విలీనం తరువాత అమెరికా రష్యాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా అవతరిస్తుంది. ఉత్తర అమెరికా ఖండంలోని 80 శాతం భూభాగం, భూమ్మీద 13 శాతం ప్రాంతం అమెరికా పరిధిలోకి వస్తుంది. కెనడా జీడీపీ 2 ట్రిలియన్ డాలర్లకు పైనే ఉంటుంది. కాబట్టి విలీనం తరువాత కెనడా అమెరికాలో మూడో అత్యంత సంపన్నమైన రాష్ట్రంగా నిలుస్తుంది. ప్రస్తుతం కాలిఫోర్నియా, టెక్సాస్ తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. విలీనం తరువాత అమెరికా ఆర్థిక వ్యవస్థ 30 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. ప్రస్తుతం 17.79 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న చైనా ఆర్థిక వ్యవస్థకు దాదాపు రెండింతలు పెద్దదవుతుంది.

**380 మిలియన్లకు అమెరికా జనాభా**

విలీనం జరిగితే కెనడా జనాభా మొత్తం అమెరికాలో కలిసిపోతుంది. అపుడు అమెరికా జనాభా సంఖ్య 380 మిలియన్లకు చేరుకుంటుంది. కెనడా విలీనం తరువాత ఉత్తర ధృవంపై అమెరికా పట్టు మరింత బిగుసుకుంటుంది. కెనడాకు చెందిన లక్ష మంది సైన్యం ద్వారా అమెరికా ఆర్కిటిక్ ప్రాంతంలోని నార్త్‌వెస్ట్ ప్యాసెజ్‌పై ఆధిపత్యం సాధిస్తుంది. విలీనం తరువాత కెనడా అపార సహజ వనరులు అమెరికా సొంతమవుతాయి. కెనడాలోని మంచినీటి నిల్వలు, ప్రపంచంలో 13 శాతంగా ఉన్న చమురు నిల్వలు అమెరికా పరమవుతాయి. ఫలితంగా అమెరికా చమురు నిల్వలు 215 బిలియన్ బారెల్స్‌కు చేరుకుంటాయి. రష్యా (100 బిలియన్ బారెల్స్), ఇరాక్ (145 బిలియన్ బారెల్స్), ఇరాన్ (208 బిలియన్ బారెల్స్) మించిపోవడమే కాకుండా సౌదీ అరేబియాకు (267 బిలియన్ బారెల్స్) దీటుగా నిలుస్తాయి.

**సింపుల్ గా తేలే వ్యవహారమా?**

అమెరికాలో కెనడా విలీనం దాదాపు అసాధ్యమన్నది కొందరు అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు చెప్పే మాట. ఇరు దేశాల మధ్య ఉన్న రాజకీయ, సాంస్కృతిక, సామాజిక అంతరాలను అధిగమించడం అంత ఆషామాషీ వ్యవహారం కాదట. ఇది చాలదన్నట్టు కొన్నేళ్లుగా అనేక అంశాల్లో ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక ఒప్పందాలు, ఒడంబడికలు కూడా పరిస్థితిని సంక్లిష్టంగా మారుస్తాయి. దీంతో ఇదంతా చర్చకే తప్ప.. పనికొచ్చే ముచ్చట కాదని విశ్లేషకులు అంటున్నారు.



## డిజిటల్ మహాకుంభ్..

### సంస్కృతి, సాంకేతికతల కలబోత

**మహా:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా జనవరి 13 నుంచి ప్రారంభంకానుంది. ఈసారి జరుగుతున్న కుంభమేళాను 'డిజిటల్ మహా కుంభ్'గా చెప్పుకోవచ్చు. ఈ మహా కుంభమేళాలో క్యూఆర్ కోడ్ ఆధారిత రైల్వే టిక్కెట్లు మొదలుకొని, డ్రోన్ల ద్వారా నిఘా, ఏఐ పార్కింగ్ వరకు ఉన్న అన్ని సాంకేతికతలను అధికారులు వినియోగిస్తున్నారు.

**40 కోట్లకు పైగా జనం వస్తారని అంచనా**

ఈ మహా కుంభమేళాకు వచ్చేవారంతా సనాతన సంస్కృతితో పాటు సాంకేతికత శక్తిని కూడా చూడగలుగుతారు. ఈసారి మహా కుంభమేళాకు 40 కోట్లకు పైగా జనం తరలివస్తారని స్థానిక అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకే భక్తుల భద్రత కోసం వీలైనంత సాంకేతికలను వినియోగిస్తున్నారు. ఇంతవరకు జరిగిన ఏ కుంభమేళాకూ ఇటువంటి సాంకేతికత అందుబాటులోకి రాలేదు. భక్తుల భద్రత దృష్ట్యా, కుంభమేళా జరిగే ప్రాంతాన్ని డ్రోన్ల ద్వారా పర్యవేక్షించనున్నారు. ఎవరైనా భక్తులు స్నానం చేస్తూ, ప్రమాదవశాత్తూ నీటిలో మునిగిపోతే వారిని లైఫ్ సేవర్ బోట్ ద్వారా రక్షించనున్నారు. దీనికి సంబంధించిన వీడియోను అధికారులు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో షేర్ చేశారు. భక్తులకు ఉచిత వైఫైతో సహా అనేక హైటెక్ సౌకర్యాలు కల్పించనున్నారు.

**క్యూఆర్ రైల్వే టికెట్**

ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహాకుంభమేళాకు రైల్వే శాఖ మూడు వేలకు పైగా రైళ్లను నడుపుతోంది. ప్రయాగ్‌రాజ్ జిల్లాలోని రైల్వే స్టేషన్లలో డిజిటల్ రైల్వే టికెటింగ్ సదుపాయం ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక విధుల్లో నియమితులైన రైల్వే సిబ్బంది క్యూఆర్ కోడ్‌లు కలిగిన జాకెట్లను ధరించనున్నారు. వీటి సాయంతో భక్తులు డిజిటల్ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. వివిధ ప్రాంతాల నుండి ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే భక్తులకు కలర్ కోడెడ్ టిక్కెట్లను జారీ చేయాలని రైల్వేశాఖ నిర్ణయించింది.

**స్మార్ట్ కెమెరా నిఘా వ్యవస్థ**

మహా కుంభమేళాలో 50 వేలకు పైగా భద్రతా సిబ్బందిని మోహరించనున్నారు. ఈ భద్రతా సిబ్బందికి సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇచ్చారు. వీరికి ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా సమయంలో ప్రతి అంగుళాన్ని పర్యవేక్షించగలిగేలా ఏఐ ఆధారిత సాధనాలు అందించనున్నారు. కుంభమేళా ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. కుంభమేళా ప్రాంతం అంతటా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఏఐ ఆధారిత డ్రోన్‌లను కూడా వినియోగించనున్నారు.

**జన సాంద్రత ఆధారిత హెచ్చరిక వ్యవస్థ**

అత్యవసర పరిస్థితుల్లో జనసమూహం అదుపు తప్పకుండా చూసేందుకు జన సాంద్రత ఆధాధిత హెచ్చరిక వ్యవస్థను ఏర్పాటు చేశారు. భక్తులు గూగుల్ భాగస్వామ్యంతో ఘాట్‌లు, టాయిలెట్లు, ఫుడ్ కోర్టులు మొదలైన వాటిని సెర్చ్ చేయవచ్చు. భక్తుల వాహనాలను పార్కింగ్ చేయడానికి పార్క్+ యాప్‌తో అధికారులు భాగస్వామ్యం కుదుర్చుకున్నారు. ఏఐ సాయంతో ప్రభుత్వ పార్కింగ్ స్థలాలలో ఐదు లక్షలకు పైగా వాహనాలను పార్క్ చేయవచ్చు. ఫాస్ట్ ట్యాగ్ ద్వారా పార్కింగ్ ఫీజు చెల్లించే సౌకర్యం కూడా ఉంటుంది.

**భాషిణి యాప్ సాయంతో..**

**మహా కుంభమేళాలో బహుభాషా చాట్‌బాట్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. భక్తులు వారి సొంత భాష లో ఇక్కడ అన్ని వ్యవహారాలు చేసుకోగలుగుతారు. దీనికోసం యూపీ ప్రభుత్వం భాషిణి యాప్‌ను ప్రారంభించింది. ఈ యాప్ ద్వారా జాతర ప్రాంతంలో నియమితులైన అధికారులు భక్తుల భాషను సులభంగా అర్థం చేసుకోగలుగుతారు. భాషిణి యాప్ 11 విభిన్న భాషలకు సహకారిగా నిలుస్తుంది.**

**రచనలకు ఆహ్వానం**

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
editor@mahaadaily.com | whatsapp- 7436939999

## నేనూ మనిషినే, దేవుడ్ని కాదు- తప్పులు జరుగుతాయ్


**తొలి పాడ్కాస్ట్లో ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు.. ఈ ఇంటర్వ్యూను మీరంతా ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నా' అని క్యాప్షన్ జోడించి షేర్ చేసిన ప్రధాని**

**మహా:** ప్రధాని నరేంద్ర మోదీ మొదటిసారి ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహిస్తోన్న పాడ్‌కాస్ట్‌లో అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కామత్ పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసుకున్నారు. ఈ పాడ్కాస్ట్కు సంబంధించిన ట్రైలర్ వీడియోను నిఖిల్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీన్ని మోదీ రీపోస్ట్ చేశారు. అందులో ప్రధాని మోదీ గతంలో చేసిన వ్యాఖ్యలను వీరు గుర్తుచేసుకున్నారు. ఈ క్రమంలో తానూ ఒక మనిషినేనని, పొరపాట్లు జరుగుతాయని మోదీ చెప్పారు. దాదాపు రెండు నిమిషాలు ఉన్న ఈవీడియోలో రాజకీయాలు, వ్యవస్థాపకత, నాయకత్వ సవాళ్లు వంటి పలు అంశాలపై ఇద్దరూ చర్చించారు. పాడ్కాస్ట్ ప్రారంభంలో నిఖిల్ కామత్ మాట్లాడారు. 'ప్రధానిని ఇంటర్వ్యూ చేస్తున్నానంటే ఒకింత భయంగా ఉంది' అని అన్నారు. దీనికి మోదీ బదులిస్తూ 'ఇదే నా ఫస్ట్ పాడ్‌కాస్ట్. దీన్ని ప్రజలు ఎలా స్వీకరిస్తారో తెలియదు మరి' అనడం వల్ల నవ్వులు పూశాయి. కాగా, రాజకీయాల్లోకి రావాలనుకునే యువతకు మీరిచ్చే సూచన ఏంటీ? అని నిఖిల్ కామత్ ప్రధానిని అడగారు. దానికి మోదీ బదులిచ్చారు. "రాజనీతి కలిగిన వ్యక్తులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉంది. ప్రజాసేవ చేయాలన్న మిషన్ తీసుకోవడం కోసం రావాలి. కానీ సొంత లక్ష్యాలు నెరవేర్చుకోవడం కోసం కాదు" అని అన్నారు. ఈ సందర్భంగా మోదీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన పాత స్పీచ్ల గురించి మాట్లాడారు. అప్పుడు తానే ఏదో అని ఉంటానని, పొరపాట్లు జరుగుతుంటాయన్నారు. తానూ మనిషినేనని భగవంతుడిని కాదు కదా అంటూ వ్యాఖ్యానించారు. తొలి రెండు సార్లు ప్రధానిగా తన అనుభవాలను మోదీ షేర్ చేసుకున్నారు. ఈ పాడ్కాస్ట్ వీడియోను ప్రధాని రీపోస్ట్ చేసి. 'ఈ ఇంటర్వ్యూను మీరంతా ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నా' అని క్యాప్షన్ జోడించారు. అయితే ప్రస్తుతం ఈ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూ ట్రైలర్ వచ్చింది. పూర్తి విడియో ఎప్పుడొస్తుందన్న దానిపై క్లారిటీ లేదు.



# నిరుద్యోగులకు శుభవార్త పలు ఉద్యోగాలకు ఎగ్జామ్ షెడ్యూల్

## వివరాలు వెల్లడించిన ఏపీపీఎస్సీ




**ఏపీ:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ల పరీక్ష తేదీను ఆ రాష్ట్ర ఏపీపీఎస్సీ ప్రకటించింది. ఈ మేరకు 8 నోటిపికేష్లనకు సంబంధించి ఏప్రిల్‌లో పరీక్షలు జరుగుతాయని వివరించింది. ఏప్రిల్ 27 నుంచి 30 వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షల నిర్వహణ ఉంటుందని స్పష్టం చేసింది. అసిస్టెంట్ డైరెక్టర్, లైబ్రేరియన్ పోస్టులకు, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ కెమిస్టు, ఏఎస్‌వో, అసిస్టెంట్ ఎలిక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పోస్టులకు పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపింది. గత వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన కొన్ని నోటిఫికేషన్లతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన నోటిఫికేషన్లకు కలుపుకుని వాటికి సంబంధించిన పరీక్షలను ఏప్రిల్ నెలలో నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ తెలిపింది.

# స్పందించాల్సిన అవసరం లేదు..

## పవన్‌కు టీటీడీ ఛైర్మన్ కౌంటర్

**ఏపీ:** క్షమాపణలు చెప్పితే పోయిన ప్రాణాలు తిరిగొస్తాయా?.. ఎవరో ఏదో చెప్పారని మేం స్పందించాల్సిన అవసరం లేదంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌వ్యాఖ్యలకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కౌంటర్ ఇచ్చారు. తొక్కిసలాట ఘటనకు టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి, టీటీడీ చైర్మన్ బాధ్యత వహించాలని పవన్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.. మృతుల కుటుంబాలకు టీటీడీ బోర్డు, పోలీసులు క్షమాపణ చెప్పాలన్నారు. తొక్కిసలాట జరుగుతుంటే పోలీసులు చోద్యం చూసినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. పోలీసుల వైఫల్యంపైనే ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్ సరిగా జరగలేదన్నారు. కాగా, తొక్కిసలాట ఘటనపై ఇవాళ పవన్ కల్యాణ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. క్షమాపణలు చెప్పేందుకు అధికారులకు ఎందుకు నామోషీ.. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతో సహా పాలక మండలి సభ్యులు..





ఈవో, ఎఈవో ఘటనకు భాధ్యత వహిస్తూ క్షమాపణలు చెప్పాలి. ఇలాంటి ఘటనలో తాను దోషిగా నిలబడాలా? అంటూ వ్యాఖ్యానించారు. మరోవైపు, టీటీడీ పాలకమండలి, ఈవో మధ్య వార్ కొనసాగుతోంది. అన్నమయ్య భవనంలో టీటీడీ పాలకమండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. పాలకమండలి సభ్యులకు కనీస సమాచారం ఇవ్వడం లేదంటూ ఈవోపై సభ్యులు మండినట్లు సమాచారం.



# శ్రీశైలంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవం

## భారీగా హాజరైన భక్తులు

**ఏపీ:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీశైలంలో ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు తెల్లవారుజాము నుంచి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించి మంగళవాయిద్యాల మధ్య ఆలయ ద్వారాలను తెరిచారు. అనంతరం మహా మంగళ హారతులను నిర్వహించారు. ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖమండప ఉత్తర ద్వారం నుంచి తీసుకొొచ్చి రావణవాహనంపై ఉంచి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ప్రతియేట రెండుసార్లు ముక్కోటి ఏకాదశి, శివముక్కోటి రోజున మాత్రమే స్వామివారిని ఉత్తర ద్వారం నుంచి గ్రామోత్సవానికి తరలించడం ఆనవాయితీగా వస్తుంది.

### ఏపీ ప్రజలకు మోదీ వెన్నుపోటు పొడిచారు

# హోదా ఇస్తామని మోసం చేశారు


## వైఎస్ షర్మిల ఎద్దేవా



**ఏపీ:** కేంద్రమంత్రి అమిత్ షాపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం విశాఖపట్నంలో జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ పోస్టర్‌ను రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ శ్రీ మాణిక్యం ఠాగూర్‌తో కలిసి వైఎస్ షర్మిల ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. 'బీఆర్ అంబేద్కర్ గురించి పార్లమెంటులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హేళనగా మాట్లాడారు. అంబేద్కర్ పేరును ఫ్యాషన్ అంటూ అవమానించారు. సభలో అంబేద్కర్ పేరు చెప్పగానే బీజేపీ ఎంపీలు నవ్వారు. ఆ విధంగా వ్యవహరించడం సరికాదు. భారత రాజ్యాంగం రాసింది అంబేద్కర్.. ఆయన రాసిన రాజ్యాంగం నేటికీ మనకు శాసనం. మన ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు. ప్రజలు సమానంగా, స్వేచ్ఛగా, సగౌరవంగా బతుకుతున్నారు అంటే రాజ్యాంగం కల్పించిన హక్కు వల్లే. బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో అంబేద్కర్ వెలుగులు నింపారు. అంటరానితనం నిర్మూలనపై అంబేద్కర్ జీవితకాలం పోరాటం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అంబేద్కర్ జపం చేస్తది. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ సభ్యులు రాజ్యాంగాన్ని హేళన చేస్తుంటే ఏపీకి చెందిన టీడీపీ, వైసీపీ, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉన్నారు. ఏపీ ప్రజలకు ప్రధాని మోదీ వెన్నుపోటు పొడిచారు. హోదా ఇస్తామని మోసం చేశారు. మొన్న మోదీ విశాఖ వచ్చినప్పుడు కనీసం విభజన హామీలపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. విశాఖ స్టీల్ మీద ఎటువంటి ప్రకటన చేయలేదు. ప్రైవేటీకరణపై కేంద్ర వైఖరేంటో చెప్పలేదు' అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

### వైఎస్ అభిషేక్‌రెడ్డి

# కన్నుమూత



వైఎస్సార్‌సీపీ నేత వైఎస్ అభిషేక్ రెడ్డి కన్నుమూశారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కాసేపటి క్రితం మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అభిషేక్‌రెడ్డి పార్థివదేహాన్ని హైదరాబాద్ నుంచి పులివెందులకు తరలిస్తున్నారు. రేపు (శనివారం) ఉదయం అభిషేక్‌రెడ్డికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. అంత్యక్రియల్లో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొననున్నారు.

### భక్తులతో కిటకిటలాడిన తిరుమల

# స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు



**ఏపీ:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల తిరుపతి దివ్యక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. రాజకీయ, క్రీడా ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో వేంకటేశ్వరస్వామినిదర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం తెల్లవారుజాము నుంచే ప్రారంభం కాగా ముందుగా వీఐపీలకు దర్శనం కల్పించిన అనంతరం ఉదయం 8 గంటల నుంచి టోకెన్లు గల భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. రాష్ట్రాల గవర్నర్లు, ఇరు తెలుగు రాష్ట్రాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర విమానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కుటుంబ సభ్యులు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్ తోపాటు పలువురు ప్రముఖులు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

### జగనన్న కాలనీల పేరు మార్పు

# పీఎంఏవై-ఎన్టీఆర్ నగర్‌గా నామాకరణం

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



**ఏపీ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. జగనన్న కాలనీల పేరు మార్చింది. కాగా, గత వైసీపీ ప్రభుత్వం నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసినటువంటి జగనన్న కాలనీల పేరును కూటమి ప్రభుత్వం మార్చివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జగనన్న కాలనీలు 'పీఎంఏవైఎన్టీఆర్ నగర్' గా మారాయి.

# నేడు బాధితుల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందజేస్తాం

## రూ. 25 లక్షల నగదు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం

### పిల్లల విద్య ఖర్చులను టీటీడీనే భరిస్తుంది..

### తిరుపతి తొక్కిసలాట మృతుల కుటుంబాలకు పరిహారం: టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు



**ఏపీ:** తిరుపతిలో వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం టోకెన్ల జారీ సమయంలో జరిగిన తొక్కిసలాటనలో మృతిచెందినవారి కుటుంబాలకు రూ. 25 లక్షల నగదు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామంటూ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో శుక్రవారం టీటీడీ పాలకమండలి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ.. 'తిరుపతి తొక్కిసలాట ఘటన దురదృష్టకరం. తొక్కిసలాటలో మృతిచెందిన ఆరుగురి కుటుంబాలకు రూ. 25లక్షల పరిహారం అందజేయాలని టీటీడీ తీర్మానించింది. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు భక్తులకు రూ. 5 లక్షలు పరిహారం, స్వల్పంగా గాయపడ్డ 31 మంది భక్తులకు రూ . 2 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని టీటీడీ నిర్ణయించింది. మృతుల కుటుంబాలకు ఇచ్చేందుకు పరిహారం చెక్కులను ఇప్పటికే సిద్ధం చేశాం. శనివారం బాధితుల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందజేస్తాం. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగమిస్తాం. అదేవిధంగా మృతుల కుటుంబాల్లోని పిల్లల విద్య ఖర్చులను టీటీడీనే భరిస్తుంది. తొక్కిసలాట ఘటనపై ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు న్యాయ విచారణకు ఆదేశించారు. తప్పిదం ఎలా జరిగిందనే దానిపై విచారణ చేస్తున్నాం. కావాలనే చేశారా లేదా ఇంకేమైనా తప్పిదం జరిగిందా అనే అంశంపై విచారణ చేయిస్తున్నాం. విచారణ త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రిని కోరుతాం. ఇలాంటి తొక్కిసలాట ఘటనలు మున్ముందు జరగకుండా చూస్తాం. తొక్కిసలాట ఘటనకు సంబంధించి తప్పు చేసిన ఎవరినీ ఉపేక్షించబోం. తొక్కిసలాటకు ముందు చిన్న చిన్న పొరపాట్లు జరిగినట్లు మా దృష్టికి వచ్చింది. బాధ్యులపై కఠినంగా చర్యలు ఉంటాయి' అంటూ టీటీడీ ఛైర్మన్ వివరాలు వెల్లడించారు.

### రాష్ట్ర ప్రజలకు వైఎస్ జగన్

# వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు



వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 'రాష్ట్ర ప్రజలందరికీ శ్రీమహావిష్ణువు ఆశీస్సులు ఉండాలని.. మన స్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు ' అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

### పవన్.. ప్రాయశ్చిత్త దీక్ష


# ఎప్పుడు చేస్తారో చెప్పాలి: బొత్స



**సాక్షి, విశాఖపట్నం:** తిరుపతి తొక్కిసలాట ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని మాజీ మంత్రి, మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. అదే విధంగా ఈ ఘటనను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమోటో కేసుగా స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక, వరుస ఘటనలతో తిరుమల ప్రతిష్టపై భక్తుల్లో నమ్మకం సన్నగిల్లుతోందని, దాన్ని కాపాడాలని న్యాయమూర్తిని కోరారు.పవన్.. ప్రాయశ్చిత్త దీక్ష ఎప్పుడు చేస్తారో చెప్పాలి: బొత్స

సాక్షి, విశాఖపట్నం: తిరుపతి తొక్కిసలాటఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని మాజీ మంత్రి, మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. అదే విధంగా ఈ ఘటనను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమోటో కేసుగా స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక, వరుస ఘటనలతో తిరుమల ప్రతిష్టపై భక్తుల్లో నమ్మకం సన్నగిల్లుతోందని, దాన్ని కాపాడాలని న్యాయమూర్తిని కోరారు.

టీటీడీ ఛైర్మన్, ఈవో మధ్య సమన్వయ లోపంతోనే ఘటన జరిగిందని పత్రికలు, డిప్యూటీ సీఎం చెబుతున్నా వారిపై చర్యలు తీసుకోవడంలో సీఎం చంద్రబాబు ఎందుకంత ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని బొత్స ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ క్షమాపణ చెప్పినంత మాత్రాన పోయిన భక్తులు ప్రాణాలు తిరిగి రావని, ఆయన ప్రాయశ్చిత్త దీక్ష ఎప్పుడు చేస్తారో చెప్పాలని విశాఖలో మీడియాతో మాట్లాడిన బొత్స సత్యనారాయణ కోరారు.



# ఊర్లకు వెళ్లే ప్రయాణికులతో విజయవాడ బస్టాఫ్ ఫుల్ రష్...

**ఎల్బీనగర్, జనవరి 10, మహా:** సంక్రాంతి సందర్భంగా స్వంత ఊర్లకు వెళ్లే ప్రయాణికులతో ఎల్బీనగర్ లోని విజయవాడ బస్టాఫ్ తో పాటు అటుగా వెళ్లే వాహనాలతో విజయవాడ జాతీయ రహదారి రద్దీగా మారింది.ఆంధ్రాకు వెళ్లేందుకు ఎల్బీ నగర్ ప్రధాన ముఖద్వారం అవ్వడంతో విజయవాడ బస్టాఫ్ వద్ద అటు ఎపిఎస్ ఆర్టీసీ,ఇటు టీఎస్ ఆర్టీసీ ఆర్టీసీ కౌంటర్లు ఏర్పాటు చేసి వచ్చి పోయే బస్సుల అప్డేట్స్ ఇస్తున్నారు. ఇది ఇలా ఉండగా అటుగా స్వంత వెహికల్స్ పై ప్రైవేట్ ,ఆర్టీసీ బస్సులలో వెళ్లే ప్రయాణికులతో విజయవాడ హైపై భారీ ట్రాఫిక్ స్థంభించింది. రాత్రి 12గంటల వరకు ఇదే పరిస్థితి కొనసాగింది.దీంతో ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు ఒక ట్రాఫిక్ డీసీపీ ఇద్దరు ఎసిపిలు ముగ్గురు ఐదుగురు సీఐలు సుమారు 70మంది సిబ్బంది విధులు నిర్వహించి ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఇది ఇలా ఉండగా ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ ట్రావెల్స్ తమ దోపిడీని అడ్డుకునే వారు లేకపోవడంతో నోటికి వచ్చిన ఫిగర్ చెప్తూ దండుకుంటున్నారు.చిన్నపిల్లలతో అక్కడికి వచ్చిన వారు చేసేది లేక దిక్కు తోచని స్థితిలో ఆ వెహికల్స్ లోనే వెళ్తున్నారు.



# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## ఇచ్చిన హామీని చంద్రబాబు నెరవేర్చాలి..భారత కమ్యునిస్టు పార్టీ



**విజయనగరం, మహా:** ఇళ్లులేని నిరు పేదలకు ఇళ్ల ఇవ్వాలని, కూటమి సర్కారు ఎన్నికల్లో ఇచ్చిన ఇళ్ల స్థలాల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యునిస్టు పార్టీ (సీపీఐ) నియోజకవర్గ కార్యదర్శి బుగత అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం విజయనగరం తహాశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, ఇళ్ల స్థలాలకు నీలా కూర్మనాథ్ గార్కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఒమ్మి రమణ మీడియాలో మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇళ్ళు లేని పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు కేటాయిస్తామన్న వాగ్దానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన జగనన్న నివేశనా స్థలాల లబ్ధిదారులకు పట్టణాల్లో సెంటుకు బదులుగా రెండు సెంట్లు, గ్రామాల్లో సెంటున్నరకు బదులు మూడు సెంట్లు ఇస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే గృహ నిర్మాణానికి 5 లక్షలు రూపాయలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు ఏ రాములు, బూర వాసు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆ అధికారులపై చర్యలేవీ...?

### ■ పవన్ ఎందుకు ప్రశ్నించడంలేదు..ఇదేనా మీ సనాతన ధర్మం..?

## మాజీ మంత్రి రోజా



**ఏపీ:** కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి రోజా మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. 'తిరుపతిలో తొక్కిసలాట ఘటనకు బాధ్యులైన కీలక అధికారులపై చర్యలు తీసుకోకపోవడం దారుణం. తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు తీసిన వారిని ఎందుకు కాపాడుతున్నారు?. ఆ ఘటనకు టీటీడీ చైర్మన్, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఎస్పీ సుబ్బారాయుడు ప్రధాన కారణం. ప్రజల్లో ఆగ్రహం రావడంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉన్నతాధికారులపై చర్యలు కోసం అంగీకరించారు. విధినిర్వహణలో పాలక మండలి, అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. టీటీడీ చైర్మన్, ఈవో, అదనపు ఈవోలపై చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ ఎందుకు అడగటం లేదు. సమాజంలో ఉన్న అభిప్రాయం తాను చెప్పడం ద్వారా ప్రజలు మెప్పు పొందటం చంద్రాబాబుకు ఇష్టమైన అధికారులపై చర్యలు కోరకుండా తన రాజకీయ ప్రయోజనాలు కాపాడుకుంటున్నారు. ఇదేనా మీ సనాతన ధర్మం..? ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తిరుపతికి వేర్వేరుగా వచ్చారంటేనే మీ వ్యూహం స్పష్టంగా అర్థమవుతుంది.' అంటూ ఆమె పేర్కొన్నారు.



# పాలక మండలి క్షమాపణ చెప్పి తీరాల్సిందే

### నేనే క్షమాపణ చెప్పా.. మీరు కూడా చెప్పాలి
### పవన్‌కల్యాణ్ కీలక వ్యాఖ్యలు

ఏపీ: తిరుపతి తొక్కిసలాట ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి స్పందించారు. ఈ ఘటనపై టీటీడీ పాలక మండలి క్షమాపణ చెప్పి తీరాల్సిందేనని అన్నారు. డిప్యూటీ సీఎంగా ప్రభుత్వంలో ఓ బాధ్యత గల వ్యక్తిగా ఘటనపై ప్రజలకు క్షమాపణ చెప్పానన్నారు. తానే క్షమాపణ చెప్పినప్పుడు మీరు కూడా చెప్పాల్సిందేనని అన్నారు. పిఠాపురం మండలం కుమారపురంలో గోకులం షెడ్లు ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బాధితుల ఆర్తనాదాలు వింటే బాధ ఏంటో అర్థమవుతుందన్నారు. క్షమాపణలు చెప్పి తీరాల్సిందేనని అన్నారు. ఈ విషయంలో వేరే దారి లేదని అన్నారు. క్షమాపణ చెప్పటం వల్ల పోయిన ప్రాణాలు రావుకాని, మీరు కోరే క్షమాపణతో ప్రజలు గౌరవంగా ఫీలవుతారని పేర్కొన్నారు. గరుడ ఉత్సవాలకు నాలుగు లక్షల మంది వస్తే విజయవంతంగా నిర్వహించగా కేవలం 2500 మంది ఉన్న స్థలంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల దురదృష్టకర ఘటన జరిగిందని ఆయన అన్నారు.

# ఔట్‌సోర్సింగ్‌లో నియమించుకోమని న్యాకోనే చెప్పిందట!

కూటమి ప్రభుత్వం పారదర్శక పాలనకు పాతరేసింది. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల నియామకాల్లో కనీస నిబంధనలు పాటించడంలేదు. గోప్యంగా ప్రైవేట్ అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కావాల్సిన వారికి పోస్టులు కట్టబెడుతోంది. తాజాగా ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (శాక్స్)లో వైద్య పోస్టులను ప్రైవేట్ అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా వైద్య శాఖ భర్తీ చేయడం విమర్శలకు దారితీసింది. ఎయిడ్స్ రోగులకు చికిత్స అందించే యాంటి రెట్రోవైరల్ థెరఫీ (ఏఆర్‌టీ) సెంటర్స్‌లో మెడికల్ ఆఫీసర్ (ఎంవో) పోస్టులను బహిరంగ నోటిఫికేషన్ ఇవ్వకుండానే హార్మోని కన్సల్టెన్సీ ద్వారా భర్తీ చేస్తున్నారు. ఇదే విధానంలో మంగళవారం ముగ్గురు వైద్యులను నియమించారు. ఈ వ్యవహారంపై 'నోటిఫికేషన్ ఇవ్వకుండా వైద్యుల నియామకమా?' శీర్షికతో బుధవారం "సాక్షి"లో కథనం ప్రచురితమైంది. దీంతో న్యాకో మార్గదర్శకాలను అనుసరించే ఔట్‌సోర్సింగ్‌లో వైద్యులను నియమిస్తున్నామని శాక్స్ అధికారులు సమర్థించుకున్నారు.



...ం మూడు వైద్య పోస్టుల భర్తీకి గత ఏడాది అక్టోబర్‌లో బహిరంగ నోటిఫికేషన్ ఇచ్చిన ఒడిశా శాక్స్ విభాగం



వైద్య పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చే... ఎంపికైన అభ్యర్థుల వివరాలను సైతం పారదర్శకంగా ప్రకటించిన ఢిల్లీ శాక్స్ వి...

# భూ బకాసురుడు

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

### ప్రెస్‌మీట్‌లో ధ్వజమెత్తిన కాంగ్రెస్ నేత కంది శ్రీనివాస రెడ్డి

**దాదాపు 400 కోట్ల విలువైన భూమిని మింగేసిన పాయల్ శంకర్**


**కబ్జాల్లో నెంబర్ వన్ ఎమ్మెల్యే శంకర్.. ప్రభుత్వ భూమిని మింగి.. బీజేపీకే అమ్మిన ఘనుడు**

**భూకబ్జా బాధితుల కోసం 7436879999 ఒక హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు**

**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ లో భూ బకాసురుడు ఎవరంటే ఠక్కున ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేరే చెబుతారని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయం లో మీడియా తో మాట్లాడుతూ పాయల్ శంకర్ చేసిన భూకబ్జాలు ఇవిగో అంటా ఆయన భూ బాగోతాన్ని బయట పెట్టారు.ఇవిగో ఆధారాలు అంటూ వాటికి కొన్ని ఆధారాలు మీడియా ముందు చూపించారు. గడిచిన పదమూడు నెలల్లో ఎమ్మెల్యే చేసిన భూ దందా విలువ సుమారు నాలుగు వందల కోట్ల వరకు ఉంటుందని తెలిపారు. తెలంగాణాలో ఇంత పెద్ద ఎత్తున భూదందా చేసిన వారిలో మన ఎమ్మెల్యే ఫస్ట్ అన్నారు.ఈయన భూదాహానికి ఆ వర్గం ఈ వర్గం అని కాకుండా అన్ని వర్గాల ప్రజలు బల య్యారన్నారు.ఓటేసి గెలిపించిన ప్రజల భూములనే బలవంతంగా బెదిరించి లాక్కున్నారన్నారు.ప్రభుత్వ భూమినే అల్లుడి పేర కబ్జా చేసి పార్టీ ఆఫీస్ కోసం అదే పార్టీకమ్మిన చరిత్ర పాయల్ శంకర్ దని ఎద్దేవా చేసారు. శ్రీశ్రీ చెప్పినట్టు అగ్గిపుల్ల సబ్బుబిల్ల కాదేది కవిత కనర్హం అన్నట్టు అసైన్డ్ భూములు , ప్రభుత్వ భూములు , ఇతరుల పట్టా భూములు కావేవి పాయల్ శంకర్ కబ్జాకు అనర్హం అని విమర్శించారు.ఆయన కబ్జా చేసిన అసైన్డ్ భూములు , ఇతరులను బెదిరించి లాక్కున్న భూములు , ప్రభుత్వ భూముల వివరాల ను సర్వే నంబర్లతో సహా మీడియా ముందు బయట పెట్టారు.ఇది మాత్రమే కాదని ఎన్నికల సమయంలోను తప్పుడు అఫిడవిట్ సమర్పించారని దుయ్యబట్టారు. ఆయన డైరక్టర్ గా ఉన్న కంపెనీలను ఎన్నికల అఫిడవిట్ లో పొందు పరచ లేదన్నారు. తన పేర స్థిరాస్తులకు సంబంధించి ఫారమ్ 26లో పేర్కొన్న విధంగా భూముల వివరాలు అసలు రెవెన్యూ రికార్డుల్లో లేనే లేవన్నారు. మరికొన్ని ఆయన పేరుతో కాకుండా ఇతరుల పేరుపై ఉన్నాయన్నారు. అంటే అవన్నీ బినామీల పేర్లతో ఉన్నాయా లేదా భవిష్యత్తులో కబ్జా చేసేద్దామనుకొని ముందే తనవి కాని స్థలాలను తనకు చెందినట్టుగా అఫిడవిట్ లో చూపించారా అని ప్రశ్నించారు.కొంత మంది భాగస్వాములు అనుచరులతో కలిసి ఆదిలాబాద్ లో భూ మాఫియా నడిపిస్తున్నాడని ఆరోపించారు.ల్యాండ్ సెటిల్ మెంట్లు చేయడం ఆయనకు వెన్నెతో పెట్టిన విద్య అన్నారు.పాయల శంకర్ కబ్జాల చరిత్ర ఆ పార్టీ అధిష్టానికి కూడా తెలిసిందని మరోమారు ఆయన ఎమ్మెల్యే కాలేడన్నారు. అందుకే ఈ మిగిలిన నాలుగేళ్లు ఎంత దొరికితే అంత దోచుకుని దాచుకుందామని చూస్తున్నారన్నారు. పాయల్ శంకర్ భూ బాగోతాన్ని అందుకు సంబంధించిన రుజువులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు సమర్పిస్తామని అంతే కాకుండా బీజేపీ అధిష్టానికి కూడా పంపిస్తామన్నారు.ఆయన దోచుకున్న భూములను వెనక్కి తీసుకుంటే 35 వేల మంది పేదలకి ఇంటి సమస్య తీర్చవచ్చన్నారు. ఇన్నాళ్లు తన ఆటలు సాగాయని ఇక ముందు సాగబోవన్నారు. ఇప్పటికే ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని పాయల్ శంకర్ భూ బాధితులు వరుస పెట్టి వస్తున్నారని ఈ ఆధారాలన్ని వాళ్లు ఇచ్చినవే నన్నారు. అందుకే పాయల్ శంకర్ భూకబ్జా బాధితుల కోసం 7436879999 ఒక హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.బాధితులెవరైనా ధైర్యంగా సంప్రదించాలని లేదా వాట్సాప్ లో సంబంధిత డాక్యుమెంట్స్ పంపించాలని కోరారు.. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. తాను ఉన్నంత వరకు శంకర్ మాఫియాను అడ్డుకుంటానని అన్యాయాన్ని ప్రశ్నిస్తూనే ఉంటానన్నారు. ఈ మీడియా సమావేశంలో ఈ కార్యక్రమం లో మావల ఎంపీపీ దర్శనాల ఏవన్,మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావు పటేల్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్‌రావు,లోక ప్రవీణ్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కౌన్సిలర్లు బండారి సతీష్,ఆవుల వెంకన్న,యెల్మెల్వార్ రామ్ కుమార్,భూమన్న,దర్శనాల లక్ష్మణ్,ఇమ్రాన్,జాఫర్ అహ్మద్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి,నాయకులు ఎం.ఏ షకీల్,మొహమ్మద్ రఫీక్,పోరెడ్డి కిషన్, కిజర్ పాషా,కందుల సుకేందర్,కొండూరి రవి,మునిగేల విట్టల్,డేరా కృష్ణ రెడ్డి,దొగ్గలి రాజేశ్వర్,అల్చెట్టి నాగన్న,షేక్ ఖలీం,సయ్యద్ షౌకత్ అలీ,మంచాల మల్లయ్య,తుడుం రాములు,ఎల్మ రామ్ రెడ్డి,సోమా ప్రశాంత్,కర్మ,అఖీమ్,ఓరగంటి అఖిల్,నరిగి ఆశన్న యాదవ్,మహేందర్,నవీన్,దయాకర్,రావుల సోమన్న,రాజీవ్,నిఖిలేష్,రమేష్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్, మహా:** పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎవరూ భయపడాల్సిన, బాధపడాల్సిన అవసరంలేదని ఆయన భరోసా కల్పించారు. పట్టణంలోని కొలిపుర కాలనీకి చెందిన తోట లింగన్నకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 60 వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని, బండారి సతీష్, సోమ ప్రశాంత్, ఫైజుల్ల, కిజార్ పాషా, కృష్ణారెడ్డి, రాంరెడ్డి, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవాభవన్‌లో పాయల్ భూ బాధితులు

- కంది శ్రీనివాస రెడ్డిని కలిసి తమ నివేదన
- అండగా ఉంటానని కెఎస్ఆర్ అభయం



**ఆదిలాబాద్, మహా:** రోజురోజుకూ పాయల శంకర్ భూబాధితులు పెరుగుతున్నారని, ఒక్కొక్కరుగా తమ వద్దకు వచ్చి మొరపెట్టుకుంటున్నారని, ఈ విషయంలో వారికి అన్ని విధాలుగా తాను అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి ధైర్యం చెప్పారు. స్థానిక ప్రజాసేవా భవన్, క్యాంపు కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చి బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. కంది శ్రీనివాసరెడ్డిని కలిసి సమస్యలను విన్నవించారు. పైసా పైసా కూడబెట్టి భూమలు కొనుగోలు చేస్తే కొందరు రాజకీయ నేతలు పలుకుబడిని ఉపయోగించి ఆక్రమించుకున్నారని, తమకు న్యాయం జరిగేలా చూడాలంటూ కంది శ్రీనివాసరెడ్డికి విన్నవించారు. బాధితులతో కార్యాలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. వారికి కంది శ్రీనివాసరెడ్డి ధైర్యం చెప్పి అండగా ఉంటానని అభయమిచ్చారు.



### ఫార్మసిటీ భూ నిర్వాసితులకు


## ఇంటి స్థలాలు

**అభ్యంతరాల స్వీకరణ ఆర్డీఓ అనంతరెడ్డి**

**ఇబ్రహీంపట్నం, మహా:** ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ఇంటి స్థలాల పట్టాలు అందించనున్నది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఆర్డీఓ పరిధి యాచారం మండలంలోని కుర్మిద్ద, నానక్ నగర్, మేడిపల్లి, తాడిపర్తి గ్రామాలలో ఫార్మాసిటీ భూ నిర్వాసితులకు ఇంటి స్థలాల పట్టాలు మంజూరు చేయనున్నట్లుగా, ఆ గ్రామాల ప్రజలకు ఆర్డీవో అనంతరెడ్డి తెలియజేశారు. ఇట్టి వివరాలను గ్రామ పంచాయతీలో నోటీసు బోర్డుపై ప్రచురించడం జరిగిందని, ఇట్టి విషయంపై ప్రజలకు ఎలాంటి అభ్యంతరాలు ఉన్నచో సంబంధిత మండల కార్యాలయంలో కానీ, ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వగలరని సూచించారు. తదుపరి ఇట్టి దరఖాస్తులు పరిశీలించిన పిదప త్వరలోనే ఇంటి స్థలాలను లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసి అందించడం జరుగుతున్నదని ఆర్డీవో తెలిపారు.

## కాంగ్రెస్ పెద్దలకు కప్పం కడుతున్న కేసీఆర్

- రేవంత్ రెడ్డిది కేవలం ప్రేక్షక పాత్రే
- అందుకే కల్వకుంట కుటుంబాన్ని కాపాడుతున్నారు
- కేంద్ర మంత్రి భండి సంజయ్ కామెంట్స్
- ఫార్ములా కేసులో అరెస్టైతే ఆందోళనలు ఎందుకు చేయాలి
- కేటీఆర్ స్వతంత్ర సమరయోధుడా అని ఆగ్రహం



**కరీంనగర్, మహా :** మాజీ సీఎం కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి కప్పం కడుతున్నందుకే రేవంత్ రెడ్డి వారిని ఏమీ చేయలేకపోతున్నారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనుమానం వ్యక్తం చేశారు. ఫార్ములా ఈకార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్టైతే ఆందోళనలు ఎందుకు చేయాలని ప్రశ్నించారు. కేటీఆర్ ఏమైనా స్వతంత్ర సమరయోధుడా? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్మును అక్రమంగా కట్టబెట్టారని ఆరోపించారు. ఇప్పుడేమో బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఫార్ములా ఈరేసులో కేబినెట్ ఆమోదం లేకుండానే విదేశీ కంపెనీకి అత్యవసరంగా కోట్లాది రూపాయలను విడుదల చేయాల్సిన అవసరం ఏం వచ్చిందన్నారు. ఫార్ములా ఈ రేస్‌తో ప్రభుత్వానికి రూ. 700 కోట్లు లాభం వచ్చిందని కేటీఆర్ అంటున్నారని, మరి ఆ లాభాలు ఎక్కడ వచ్చాయో చూపించాలని సవాల్ విసిరారు. లొట్టపీసు సీఎం, లొట్టపీసు ప్రభుత్వమని కేటీఆర్ మాట్లాడుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నాడని నిలదీశారు. కేటీఆర్‌పై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. కేటీఆర్ అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోకపోవడానికి కారణమేమిటన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ పెద్దలకు కప్పం కడుతున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని, ఆ రెండు పార్టీలు ఒక్కటేనని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాపై బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. సీఎంను పట్టుకుని లొట్టపీసు సీఎం, చిట్టినాయుడు, సన్నాసిగాడు అని తిడుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేటీఆర్ తిడుతున్నా సీఎం పట్టించుకోకుండా విచారణ పేరుతో అరెస్ట్ చేయకుండా జాప్యం చేస్తున్నారంటే తనకు అనేక అనుమానాలు కలుగుతున్నాయన్నారు. కేసీఆర్ తో రేవంత్ రెడ్డి లోపాయికారీ ఒప్పందం చేసుకున్నట్లు అనుమానమొస్తుందన్నారు.

### ఘనంగా సీనియర్ న్యాయవాది

## జన్మదిన వేడుకలు



**ఎల్బీనగర్, మహా:** ఎల్బీనగర్ కు చెందిన సీనియర్ న్యాయవాది ఎమ్ ఇంద్రసేనారెడ్డి 72వ జన్మదిన వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి శిష్యులు అయిన న్యాయవాదులు బార్ కౌన్సిల్ మెంబర్స్ జి,రామారావు, అనంత్ సేనారెడ్డి,దండెం రాంరెడ్డి, డీకొండ రవీందర్, పాలకుర్తి రాములు, పట్లోల సుదర్శన్ రెడ్డి ,శశిధర్ రాజు,మాధవ రెడ్డి,రమేష్ మరియు విజయ్ భాస్కర్ రెడ్డి తరదితరులు పాల్గొని ఇంద్ర సేన రెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## శాంతి సౌభ్రాతృత్వం పెంపొందించేవే పండుగలు

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి**



**ఇబ్రహీంపట్నం, మహా:** ప్రజల మధ్యన ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించడానికి పండుగలు దోహదం చేస్తాయని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామంలో మదార్ సావుల దర్గా పునరుద్ధరణ చేసి ఐదేండ్లు పూర్తయిన సందర్భంగా ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తాంజనేయ దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్గా ఉర్సు ఉత్సవాలు, ముక్కోటి ఏకాదశి వేడుకలు ఒకేరోజు గ్రామస్థులంతా కలిసి వైభవంగా నిర్వహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అందరూ కలిసి మెలిసి గుడి, ధర్గా, చర్చి నిర్మించుకొని మంచి వాతావరణాన్ని తయారుచేసి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. గతంలో రాజకీయ కక్షలతో అట్టుడికిన గ్రామం నేడు సామరస్యానికి ప్రతీకగా నిలిచి, అభివృద్ధిలో అగ్రగామిగా ఎదిగిందని చెప్పారు. గ్రామం నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన ఇంటలిజెన్స్ డీజీపీ బత్తుల శివధర్ రెడ్డి ఆదర్శంగా యువత అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని అన్నారు. గ్రామంలో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన భక్తాంజనేయ దేవాలయం,పోచమ్మ గుడి, మదార్ సావుల ధర్గాలను పునర్నిర్మాణం చేసుకోవడమే గాక, నూతనంగా శివాలయం, చర్చిల నిర్మాణం కూడా జరిగిందని ఆయన వివరించారు. వీటితో పాటు రోడ్లు, ట్యాంకులు, డ్రైనేజీలు, పచ్చదనం , స్మశాన వాటికల నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులు పూర్తయినట్లు చెప్పారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయలు, మిగతా సమయాల్లో అభివృద్ధి అనే మంత్రం యువతకు బోదపడితే గ్రామాల్లో అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని అన్నారు. గ్రామంలో ఊరేగింపు నిర్వహించిన అనంతరం ధర్గా కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, మాజీ సర్పంచులు యాదగిరి, బీరప్ప, జయమ్మ, మాజీ ఎంపిటిసిలు నాగటి నాగమణి, బండ ఎంకమ్మ , సొసైటీ వైస్ చైర్మన్ సామ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ బాసాని రాజిరెడ్డి, పోలీస్ రామచంద్రా రెడ్డి, యెర్నాగి రవీందర్, గుజ్జ యాదగిరి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఊరికి వెళ్లే ప్రజలు సోషల్ మీడియాలో

## పోస్ట్ చేయవద్దు



**ఇబ్రహీంపట్నం, జనవరి 10, మహా:** సంక్రాంతి పండగ సందర్భంగా సొంత ఊరికి వెళ్ళే ప్రజలకు దొంగతనాల నివారణ గురించి, ఇబ్రహీంపట్నం పోలీస్ కమిషనర్ కేపీవీ రాజ్ ముఖ్య సూచనలు చేశారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ కార్యాలయం పరిధిలోని ప్రజలు సంక్రాంతి పండుగ సందర్భంగా ఊరికి వెళ్ళే సమయంలో వీలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులు, నగదు మరియు బంగారం ఆభరణాలు పెట్టకుండా, వాటిని బ్యాంకు లాకర్లో లేదా భద్రంగా ఉన్న చోట దాచుకోవడం ఉత్తమం అని అన్నారు. బీరువా తాళం చెవులు బీరువా పైన కానీ, బీరువాలోని బట్టల క్రింద, ఇంట్లో పెట్టి వెళ్లవద్దని సూచించారు. ప్రస్తుతం ఉంటున్న ఇంటి వద్ద ఉండే వాహనాలను పార్క్ చేసి తాళం చెవులు వెంట తీసుకుని వెళ్తే మంచిదని తెలిపారు. ఇళ్లకు నాసిరకం తాళాలు వాడొద్దని, తాళం కనపడకుండా పరదాను అడ్డుగా వేయాలన్నారు. ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచాలని సూచించారు. ఇంటి గేటుకు లోపల నుంచి తాళం వేయండని పేర్కొన్నారు. బయటకు వెళ్ళేటపుడు ఇంట్లో, బయట లైట్ వేసి, పేపర్ బాయ్, పాలు వేసే వాళ్లకు రావద్దని చెప్పాలన్నారు. నమ్మకమైన వ్యక్తిని కాపలదారుడిగా నియమించుకోవాలని సూచించారు. ఊరికి వెళ్ళేటప్పుడు మీకు నమ్మకమైన వారికి, అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం అందివ్వడం తప్పనిసరి అని తెలిపారు. ఊరికి వెళ్ళిన తర్వాత కూడా ఇంటి పక్క వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటూ ఉండాలన్నారు. ముఖ్యంగా చైన్స్ స్నాచర్స్ కారణంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## అజ్ఞాతం వీడి.. జనజీవన స్రవంతిలో కలవండి

**సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా**



**వరంగల్, మహా:** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని వంగపాడు గ్రామానికి చెందిన మావోయిస్టు నేత మందా రూబెన్ అలియాస్ మంగన్న గత 40 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉండగా.. ఆయన కుటుంబాన్ని శుక్రవారం సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా పరామర్శించారు. ఈ సందర్భంగా రూబెన్ తల్లి చంద్రమ్మతోపాటు కుటుంబ సభ్యుల ప్రస్తుత స్థితిగతులతోపాటు చంద్రమ్మ ఆరోగ్య పరిస్థితిని డీసీపీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం సోమయ్య తల్లి చంద్రమ్మకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పంపించిన చీరతోపాటు కుటుంబ సభ్యులకు దుప్పట్లు, నిత్యావసర సరకులను పోలీసు అధికారులు అందజేశారు. ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడితే వైద్య చికిత్స అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అజ్ఞాతంలో ఉంటూ మావోయిస్టు పార్టీలో పని చేసి సాధించింది శూన్యం అని, ఇకనైనా రూబెన్ అజ్ఞాతం వీడి జనంలోకి రావాలన్నారు. ప్రస్తుత రోజుల్లో మావోయిస్టులకు ప్రజాదరణ తగ్గిందన్నారు. ఇవే కాకుండా అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు ఆరోగ్య సమస్యలతోపాటు వ్యక్తిగత సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదురుకాల్పుల్లో హతమయ్యారని, అదేవిధంగా మందా రూబెన్ ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే, అతనిపై ఉన్న రివార్డ్ తోపాటు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు అందేలా కృషిచేస్తామని డీసీపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసీపీ తిరుమల్, స్పెషల్ బ్రాంచ్ 2 ఏసీపీ పార్థసారథి, హసన్ పర్తి ఇన్స్ స్పెక్టర్ చేరాలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తులేకలాన్‌లో ఉర్సు ఉత్సవాలు

**ఇబ్రహీంపట్నం, మహా:** మదార్స సాహెబ్ దర్గా ఉర్సు ఉత్సవాలు తులేకలాన్ గ్రామంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామంలో మదార్ సాహెబ్ దర్గా ఉర్సు ఉత్సవాలలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సంవత్సరం దర్గా ఉర్సు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ ఉత్సవాల్లో మతాలకు, కులాలకు అతీతంగా ప్రజలు పాల్గొని అల్లా ఆశీర్వాదం పొందడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో ఉత్సవాల సందర్భంగా పండగ వాతావరణం నెలకొందని సంతోషం వ్యక్తం చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా గ్రామంలోని ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కలగాలని, ప్రజలు సుఖ సంతోషాలతో మెలగాలని కోరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నారెడ్డి కిషన్ కిషన్ రెడ్డి, బోడ మహేందర్, వెంకటరెడ్డి, దాసు, యాదయ్య, రాములు గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పోల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సు



**వరంగల్, మహా:** వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం దేశాయ్ పేట్ లోని సీకేఎం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నియంత్రణ, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'సీకేఎం కళాశాల ఎంతో గొప్ప చరిత్ర కలిగిన కళాశాల. ఎందరో మహానుభావులు ఈ కళాశాలలో విద్యను అభ్యసించి గొప్పవారు అయ్యారు. నేడు మనం చూస్తున్న ఎంతోమంది ప్రముఖులు, మేధావులు, రాజకీయ వేత్తలు ఈ కళాశాలలోనే విద్య నేర్చుకున్నవారే. నాటి తరంలో ఈ కళాశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు విద్య పట్ల, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించినవారు కాబట్టే నేడు గొప్ప రంగాలలో రాణిస్తున్నారు. కానీ ఇప్పటి తరం విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ప్రతి విద్యార్థి చదువుకునే వయసు నుండే అన్ని విషయాలతోపాటు సమాజంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ప్రతి ఒక్కరూ తమ తమ చుట్టూ ఉన్న వ్యక్తులకు, కుటుంబ సభ్యులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించాలని కోరారు. వాటి వలన కలిగే నష్టాల గురించి తెలియపరచడం విద్యార్థులు తమ బాధ్యతగా భావించాలి. అదే విధంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ పూర్తి జీవితాన్ని అనుభవించాలి. ప్రస్తుతం మన దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుంది.. ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు చొప్పున మరణిస్తున్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు నిర్లక్ష్యం వహిస్తే దాని పరిణామం మన మరణమే అని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. నిండు జీవితాన్ని చేజేతులారా నాశనం చేసుకొని కుటుంబ సభ్యులకు గుండె కోతను మిగులుస్తారా ఒక్కసారి ఆలోచించుకోండి.. ఎవరు ఎన్ని చెప్పినా మీ ప్రయాణ భద్రతే మీ ప్రాణానికి రక్ష అని తెలుసుకోండి. నిర్లక్ష్యాన్ని వీడండి నిండు జీవితాన్ని కాపాడుకోండి అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలి' అంటూ ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంతే జార్గంజ్ ఇన్స్పెక్టర్ ఏం ఎ షుకూర్, కళాశాల ప్రిన్సిపాల్, ఎన్‌సీసీ కమాండర్ సతీష్ కుమార్, ఎన్ సీసీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిమహావిష్ణువును దర్శించుకున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దంపతులు

**రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి.. ప్రజా పాలనలో ప్రజల ప్రభుత్వం కొనసాగుతుంది**

**ఇబ్రహీంపట్నం, మహా:** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మునుగోడు నియోజకవర్గంలోని దేవలమ్మనాగారం గ్రామంలో స్వయంభుగా వెలసిన ఆది మహా విష్ణు దేవస్థానం నిర్వహించిన బ్రహ్మోత్సవాలు, దేవాలయ రాజగోపురం, శిఖర ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా ఆలయం కమిటీ ఆహ్వానం మేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిమగల మహావిష్ణు స్వయంభుగా వెలిసిన ఆదిమహావిష్ణు స్వరూపాన్ని దర్శించుకోవడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని, ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక శోభ కలిగి ఉండాలని ఆ దేవుని కోరారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజల సంతోషమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి సమన్యాయం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, ఆ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖరరావు, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్, డైరెక్టర్లు రాజు, రామారావు, జమాల్పూర్ శ్యామ్ లాల్, శివ పాల్గొన్నారు.






## హైదరాబాద్‌లో ఎలీ లిల్లీ జీసీసీ!

**న్యూఢిల్లీ, జనవరి 9:** ఔషధ రంగ దిగ్గజం ఎలీ లిల్లీ అండ్ కంపెనీ.. హైదరాబాద్‌లో ఓ నూతన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను తెచ్చే యోచనలో ఉన్నది. ఈ మేరకు గురువారం ఇక్కడ ప్రకటించింది. 1,000 1,500 మేర అత్యంత నైపుణ్యం కలిగిన ఉద్యోగులనూ నియమించుకోవాలని చూస్తున్నది. కాగా, లిల్లీ క్యాపబిలిటీ సెంటర్ ఇండియా (ఎల్‌సీసీఐ) హైదరాబాద్‌గా ఈ జీసీసీని పిలుస్తామని, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సొల్యూషన్స్ డెలివరీకి ఆరంభంలో ఆటోమేషన్, కృత్రిమ మేధస్సు, సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ ఇంజినీరింగ్, క్లౌడ్ కంప్యూటింగ్‌లపై దృష్టి పెడుతామని, దీంతో ప్రపంచవ్యాప్తంగా లిల్లీ సామర్థ్యాలను విస్తరిస్తామని ఓ ప్రకటనలో సంస్థ వెల్లడించింది. ఎలీ లిల్లీ నిర్ణయం.. హైదరాబాద్ ప్రతిష్ఠను మరింత పెంచగలదని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

# దేశ నిర్మాణమే మా ప్రధాన లక్ష్యం

## చైర్మన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ

ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్‌అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పలువురు సెలబ్రిటీలు సైతం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది.


దేశ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొంది. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక సామర్థ్యాలను ఎల్ అండ్ టీ మెరుగుపరిచిందని వివరించింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అసాధారణ ఫలితాలు సాధించాలంటే అసాధారణమైన కృషి అవసరమని పేర్కొంది. ఈ విస్తృత లక్ష్యాన్నే చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తాయని వివరణ ఇచ్చింది.



### వారానికి 90 గంటలు పని చేయాలన్న చైర్మన్

ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్‌అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎల్‌అండ్‌టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్‌లైన్‌లో సుబ్రహ్మణ్యన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలేకపోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు. అంతటితో ఆగని సుబ్రహ్మణ్యన్.. వారానికి 90 గంటలు పని చేయాలని సైతం ఆయన సెలవిచ్చారు. తాను ఒక చైనా వ్యక్తితో మాట్లాడానని, చైనా కార్మికులు వారానికి 90 గంటలు పని చేస్తారని, అమెరికన్లు 50 గంటలే పని చేస్తారు కాబట్టి కొన్ని రోజుల్లో అమెరికాను చైనా దాటేస్తుందని ఆ వ్యక్తి చెప్పినట్టు సుబ్రహ్మణ్యన్ చెప్పుకొచ్చారు.


## మార్కెట్లలో ఆ 15 నిమిషాలు



**ముంబై, జనవరి 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు ప్రతీ వారం 5 రోజులు ట్రేడింగ్ అవుతాయన్నది తెలిసిందే. సెలవులు మినహా సాధారణంగా సోమవారం నుంచి శుక్రవారం వరకు ట్రేడింగ్ జరుగుతుంది. రోజూ ఉదయం 9:15 గంటల నుంచి మధ్యాహ్నం 3:30 గంటల వరకు స్టాక్స్ క్రయవిక్రయాలుంటాయి. అయితే అసలు మొదలయ్యేది ఉదయం 9 గంటలకేనన్న విషయం మీకు తెలుసా? మరి ఆ 15 నిమిషాలు ఏం జరుగుతుంది?


## బెంజ్ 8 మాడళ్లు

**పుణె, జనవరి 9:** లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ బెంజ్..ప్రస్తుత సంవత్సరంలో దేశీయ మార్కెట్లోకి ఎనిమిది కొత్త మాడళ్లను విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. వీటిలో ఎలక్ట్రిక్ మాడళ్లతోపాటు పలు లగ్జరీ మాడళ్లు ఉన్నాయని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. గడిచిన సంవత్సరంలో సంస్థ రికార్డు స్థాయి 19,565 యూనిట్ల వాహనాలను విక్రయించింది.




## శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో దిగజారిన భారత్ ర్యాంక్..!

ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో భారత్ 85వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 80వ స్థానంలో ఉండగా.. ఈ సారి ఐదు స్థానాలు దిగజారింది. వీసా రహితంగా ట్రావెల్ చేయగలిగిన గమ్యస్థానాల ఆధారంగా హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2025 ఈ ర్యాంకింగ్స్‌ను ఇచ్చింది. మొత్తం 199 దేశాల్లో అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితాను ప్రకటించింది. ఈ జాబితా ప్రకారం భారత పాస్‌పోర్టుతో 57 దేశాలకు వీసా లేకుండానే ప్రయాణించే వీలుంది. ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ఇచ్చిన డేటా ఆధారంగా ఈ ర్యాంక్‌లను ప్రకటించింది. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితాలో సింగపూర్ (Singapore) తొలి స్థానంలో నిలిచింది. ఈ దేశ పాస్‌పోర్టు కలిగిన వారు వీసా లేకుండానే 195 దేశాలకు వెళ్లొచ్చు. సింగపూర్ తర్వాత జపాన్ రెండో స్థానంలో నిలిచింది. ఈ దేశ పాస్‌పోర్టుతో




వీసా లేకుండానే 193 దేశాలను చుట్టేయొచ్చు. ఇక ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, దక్షిణ కొరియా, స్పెయిన్ దేశాలు మూడో స్థానంలో నిలిచాయి. ఈ దేశాల పాస్‌పోర్టుతో వీసా లేకుండా 192 దేశాలను సందర్శించొచ్చు. ఆ తర్వాత ఆస్ట్రియా (191), డెన్మార్క్ (191) దేశాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

## బీమా జ్యూవెల్స్ ప్రచారకర్తగా శోభితా ధూళిపాళ




ఆభరణాల విక్రయ సంస్థ బీమా జ్యూవెల్స్ ప్రచారకర్తగా ప్రముఖ నటి శోభితా ధూళిపాళ నియమితులయ్యారు. 'ఎదిగే కొద్దీ మరింత ప్రకాశించండి' అనే నినాదంతో సరికొత్త ప్రచారకార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా కంపెనీ ఎండీ అభిషేక్ బిందుమాధవ్ మాట్లాడుతూ..నమ్మకం, స్వచ్ఛత, నైపుణ్యం, అంకితభావం అనే పిల్లర్లపై బీమా జ్యూవెల్స్ నిర్మించబడిందని, 100 సంవత్సరాలుగా కస్టమర్లకు సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL





## రాంచీలో ఆల్‌ఖయిదా సభ్యుడి అరెస్టు

**రాంచీ:** ఆల్‌ఖయిదా ఉగ్రవాద సంస్థతో లింకున్న వ్యక్తిని రాంచీలో అరెస్టు చేశారు. ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు... షాహబాజ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అల్ ఖయిదా ఏక్యూఐఎస్ సంస్థతో అతనికి లింకు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. షాహబాజ్‌తో లింకున్న అనేక మందిని ఇప్పటికే అరెస్టు చేశారు. పరారీలో ఉన్న అతని లొకేషన్‌ను రాంచీలో ట్రేస్ చేశారు. ఆ తర్వాత ఏటీఎస్ పోలీసుల సాయంతో స్పెషల్ సెల్ పోలీసులు అతన్ని పట్టుకున్నారు.

# స్క్విడ్ గేమ్‌లో మోదీ, అమిత్ షా, రాహుల్.. ?

ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'స్క్విడ్ గేమ్'. హ్వాంగ్ డాగ్ హ్యూక్ దర్శకత్వంలో వచ్చిన ఈ కొరియన్ సిరీస్‌లో డబ్బు కోసం సగటు మనిషి ఆడే నెత్తుటి ఆటను ఆసక్తికరంగా చూపించారు. ఆటలు ఆడేందుకు వచ్చిన 456 మందిని ఒక దీవికి తీసుకువెళ్లి అక్కడ చిన్న పిల్లలు ఆడుకునే రెడ్‌లైట్, గ్రీన్‌లైట్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహిస్తారు. ఇందులో నటించిన వాళ్లంతా గ్రీన్ డ్రెస్సులు ధరించి కనిపిస్తారు. ఇప్పటికే రెండు భాగాలుగా వచ్చిన ఈ వెబ్ సిరీస్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ నేపథ్యంలో ఈ 'స్క్విడ్ గేమ్'లో ఇండియన్ సినీ స్టార్స్ పాల్గొంటే ఎలా ఉంటుందో చూపించే వీడియో ఇటీవలే వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఈ గేమ్‌లో పొలిటికల్ లీడర్స్ పాల్గొన్న వీడియో నెట్టింట ట్రెండ్ అవుతోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, జై శంకర్, ప్రతిపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, అఖిలేశ్ యాదవ్ సహా పలువురు నేతలు గ్రీన్ డ్రెస్‌లు ధరించి పార్లమెంట్ సమావేశాలకు హాజరైనట్లు వీడియోను సృష్టించారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా బ్లాక్ డ్రెస్‌లో సమావేశాలకు అధ్యక్షత వహించారు. ఏఐ ఆధారంగా సృష్టించిన ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట ట్రెండ్ అవుతోంది. కాగా, ఈ ఫ్రాంచైజ్ నుంచి 2021లో సీజన్ 1 రాగా.. బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. రిలీజ్ అయిన కేవలం 28 రోజుల్లో ఈ సిరీస్‌ను ప్రపంచ వ్యాప్తంగా 11 కోట్ల మంది నెట్‌ఫ్లిక్స్ యూజర్లు చూశారు. సిరీస్‌లో వయొలెన్స్ ఎక్కువ ఉన్నప్పటికీ ప్రేక్షకులకు బాగానే చేరువైంది. ఇక గతేడాది డిసెంబర్‌లో 'స్క్విడ్ గేమ్ సీజన్ 2' కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సీజన్ 1 కథ విషయానికి వస్తే.. జీవితంలో సర్వస్వం కోల్పోయిన 456 మందిని ఒక దీవికి తీసుకువెళ్లి అక్కడ చిన్నపిల్లలు ఆడుకునే రెడ్‌లైట్, గ్రీన్‌లైట్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహిస్తారు. మొత్తం ఆరు గేమ్స్ ఉన్న ఇందులో ఫస్ట్ గేమ్ గెలిచిన వారు సెకండ్ రౌండ్‌లోకి ఆ తర్వాత చివరగా వచ్చేవారికి 'స్క్విడ్ గేమ్' నిర్వహిస్తారు. అయితే ఫైనల్‌గా వచ్చేవాళ్లు మొత్తం డబ్బు గెలుచుకోవచ్చు. ఇక మొదటిరౌండ్ నుంచే ఎలిమినేషన్ అయిన వారిని నిర్వాహకులు చంపేస్తూ ఉంటారు. చూడడానికి చిన్నపిల్లల ఆటలు లాగ ఉన్న మొత్తం వయొలెన్స్ కనిపిస్తుంటుంది. ఈ సీజన్ 2 కథ విషయానికి వస్తే.. స్క్విడ్ గేమ్ రెండో సీజన్ ఆట ప్రారంభమవుతుంది. ఇందులో స్క్విడ్ గేమ్ ఫస్ట్ సీజన్ గెలిచిన అనంతరం అందులో జరుగుతున్న అన్యాయాలకు సంబంధించి ప్లేయర్ 456 (గిహన్) కనిపెట్టాలని చూస్తాడు.



## రైలు ప్రయాణికుడ్ని బెల్టుతో కొట్టిన కోచ్ అటెండెంట్స్, టీటీఈ

**న్యూఢిల్లీ:** కోచ్ అటెండెంట్స్, టీటీఈ కలిసి రైలు ప్రయాణికుడ్ని దారుణంగా కొట్టారు. కోచ్ అటెండెంట్ అతడ్ని బెల్ట్‌తో బాదాడు. ఆ తర్వాత వారంతా కలిసి కిందపడిన ప్రయాణికుడి మీదకు ఎక్కి కాళ్లతో తొక్కి తన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆ ముగ్గురు రైల్వే ఉద్యోగులను సస్పెండ్ చేశారు. అమృత్‌సర్‌కతిహార్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో ఈ సంఘటన జరిగింది. కదులుతున్న రైలులో ప్రయాణికుడు షేక్ తాజుద్దీన్‌తో కలిసి టీటీఈ రాజేష్‌కుమార్, కోచ్ అటెండెంట్ విక్రమ్ చౌహాన్ మద్యం సేవించారు. కాగా, మద్యం మత్తులో టీటీఈపై దాడికి ప్రయాణికుడు షేక్ తాజుద్దీన్ ప్రయత్నించాడు. దీంతో కోచ్ అటెండెంట్ విక్రమ్ చౌహాన్ రెచ్చిపోయాడు. బెల్ట్‌తో అతడ్ని చితకబాదాడు. మరో కోచ్ అటెండెంట్ సోను మహతో కూడా అక్కడకు చేరుకున్నాడు. వారంతా కలిసి తాజుద్దీన్ మీదకు ఎక్కి కాళ్లతో తన్నారు.

మరోవైపు రిజర్వేషన్ కంపార్ట్‌మెంట్‌లో జరిగిన ఈ సంఘటనను కొందరు ప్రయాణికులు మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేశారు. రైల్వేకు ట్యాగ్ చేయడంతో పాటు సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీంతో




ఈ వీడియో క్లిప్ వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో రైల్వే పోలీసులు స్పందించారు. మద్యం సేవించిన ప్రయాణికుడు షేక్ తాజుద్దీన్‌ను స్టేషన్‌లో రైలు నుంచి దించివేశారు. కాగా, డ్యూటీలో మద్యం సేవించిన టీటీఈని రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే కోచ్ అటెండర్లు పరారయ్యారు. ఈ ముగ్గురు రైల్వే సిబ్బందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. రైల్వే కూడా ఈ సంఘటనపై స్పందించింది. ఆ ముగ్గురు రైల్వే ఉద్యోగులను సస్పెండ్ చేసింది.

# ఇండియా బ్లాక్ శాశ్వతం

## కేవలం ఎన్నికల్లో పోటీ కోసం కాదు: ఫరూక్ అబ్దుల్లా

**శ్రీనగర్:** ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ శాశ్వతమని జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా అన్నారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసమే కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఇండియా' బ్లాక్‌లో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పరస్పరం తలపడుతున్నాయి. ఈ కూటమికి చెందిన టీఎంసీ, శివసేన (యూబీటీ) వంటి పార్టీలు ఆప్‌కు మద్దతు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో 'ఇండియా' కూటమి ఐక్యత, మనుగడపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే అయితే ఈ కూటమిని ముగించవచ్చని ఫరూక్ అబ్దుల్లా కుమారుడు, జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా గురువారం సూచించారు.

కాగా, ఈ పరిణామాల నేపథ్యంలో 'ఇండియా' కూటమి భవిష్యత్తు గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఫరూక్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసం కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వే




షాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఈ కూటమి శాశ్వతం. ఇది ప్రతి రోజు, ప్రతి క్షణానికి సంబంధించినది' అని అన్నారు. అయితే ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని ప్రభుత్వం కేంద్రంతో పోరాటం చేయదని తెలిపారు. జమ్ముకశ్మీర్ సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

## ఉగ్రవాదులున్న జైలు వద్ద డ్రోన్..

### 8 రోజుల తర్వాత గుర్తింపు

**భోపాల్:** ఉగ్రవాదులను ఉంచిన జైలు వద్ద డ్రోన్ ల్యాండ్ అయ్యింది. కెమెరాలున్న దీనిని 8 రోజుల తర్వాత భద్రతా సిబ్బంది గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆ జైలులోని భద్రతా ప్రమాణాలపై విమర్శలు వెల్లువెత్తాయి. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. అక్కడి కేంద్ర కారాగారంలో కరుడు గట్టిన 69 మంది ఉగ్రవాదులను ఉంచిన ప్రత్యేక సెల్ బీ బ్లాక్ సమీపంలో ఒక డ్రోన్ పడి ఉంది. జనవరి 8న భద్రతా సిబ్బంది దీనిని గుర్తించారు. కాగా, కెమెరాలున్న చైనా తయారీ డ్రోన్ భోపాల్ జైలు వద్ద కనిపించడం కలకలం రేపింది. డిసెంబర్ 31న అది అక్కడ ల్యాండ్ అయినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా భద్రతా సిబ్బంది తెలుసుకున్నారు. గత ఎనిమిది రోజులుగా జైలు ప్రాంగణంలో ఆ డ్రోన్ ఉన్నప్పటికీ ఎవరూ గమనించలేదు. ఈ నేపథ్యంలో ఆ జైలులో భద్రతా లోపాలు, సిబ్బంది నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు ఆ డ్రోన్ యజమాని స్థానిక డాక్టర్ స్వప్నిల్ జైన్‌గా పోలీస్ అధికారులు గుర్తించారు. అతడి కుమారుడి కోసం కొన్న ఆ డ్రోన్ డిసెంబర్ 31న నియంత్రణ కోల్పోయి జైలు సమీపంలో పడినట్లు తెలుసుకున్నారు.



బీచ్‌లో సూపర్ ఛిల్‌గా

# అలియాభట్..

## ఇంతకీ వెకేషన్ ట్రిప్‌లో ఏమేం చేసిందో చూశారా..?

గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారే భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ హీరోయిన్ అలియా భట్. గతేడాది జిగ్రా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ భామ ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉంది. కాగా ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండే ఈ బ్యూటీ షూటింగ్ పనుల నుంచి బ్రేక్ తీసుకుంది. ప్రస్తుతం వెకేషన్ టూర్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఈ భామ ఇంతకీ ఎక్కడికెళ్లిందో తెలుసా..? ప్రపంచ ప్రఖ్యాత టూరిజం స్పాట్స్‌లో ఒకటైన థాయ్‌లాండ్. బికినీలో థాయ్‌లాండ్ దీవుల్లోని సముద్రంలో జలకాలాడింది. సాగరతీరంలో విహరిస్తూ ప్రకృతిని అందాలను ఆస్వాదించింది. బ్లాక్ గాగుల్స్ పెట్టుకొని స్టైలిష్‌గా బోటు రైడ్ చేసింది. ఉదయాన్నే జిమ్ సెషన్‌కు వెళ్లింది. ఆ తర్వాత తనకిష్టమైన పుస్తకం చదివింది. అలియాభట్ థాయ్‌లాండ్ వెకేషన్‌లో సూపర్ ఛిల్ అవుట్ మూడ్‌లో ఉన్న ఫొటోలు ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. అలియాభట్ ప్రస్తుతం అల్ఫా, లవ్ అండ్ వార్ సినిమాల్లో నటిస్తుండగా.. చిత్రీకరణ దశలో ఉన్నాయి.

# జిమ్‌లో గాయపడిన రష్మిక..



నేషనల్ క్రష్ రష్మిక మందన్నాకి ప్రమాదం జరిగింది. రష్మిక జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ విషయంపై డాక్టర్‌ను కలువగా.. గాయం చిన్నదే అని.. పెద్దగా ప్రమాదం లేదని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఒక వారం పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. దీంతో రష్మిక ప్రస్తుతం ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకుంటున్నట్లు సమాచారం. ఇటీవలే పుష్ప 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ భామ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకుంది. ఇప్పటికే యానిమల్‌తో హిట్‌ని ఖాతాలో వేసుకున్న ఈ భామకి పుష్ప 2 తోడవడంతో రష్మిక రేంజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. మరోవైపు ఈ ఏడాది రష్మిక నటిస్తున్న చిత్రాలలో చావా సినిమా ఒకటి. విక్కీ కౌశల్ హీరోగా వస్తున్న ఈ సినిమా మహరాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఇదే కాకుండా సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా వస్తున్న సికిందర్ చిత్రంలో కూడా కీలక పాత్రలో నటిస్తుంది ఈ భామ.

# డిటెక్టివ్‌గా మమ్ముట్టి..

## డొమినిక్ అండ్ ది లేడీస్ పర్స్ ట్రైలర్ చూశారా..!



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డొమినిక్ అండ్ ది లేడీస్ పర్స్. తమిళ అగ్ర దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మమ్ముట్టి సొంత ప్రొడక్షన్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి ట్రైలర్‌ను వదిలారు మేకర్స్. ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే.. మమ్ముట్టి ఇందులో డొమినిక్ అనే డిటెక్టివ్ పాత్రలో నటించబోతున్నాడు. ఆసుపత్రిలో దొరికిన లేడీస్ పర్సుకి సంబంధించి ఈ కథ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తప్పిపోయిన ఆ లేడీస్ పర్స్ ఎవరిది అని డొమినిక్ కనిపెట్టాడా.. ఇంతకీ ఆ పర్స్‌లో ఏముంది.. ఈ పర్స్‌కి మర్డర్స్‌కి సంబంధం ఏంటి అనేది తెలియాలంటే ఈ సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. డా.నీరజ్ రాజన్ ఈ సినిమాకు కథను అందిస్తుండగా.. గోకుల్ సురేష్, సుస్మితా భట్, విజి వెంకటేష్, వినీత్, విజయ్ బాబు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటించబోతున్నారు.

# ఫన్ బకెట్ భార్గవ్‌కి 20 ఏండ్ల కఠిన కారాగార శిక్ష

మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో తెలుగు యూట్యూబర్, ఫన్ బకెట్ భార్గవ్‌కి 20 ఏండ్ల జైలు శిక్ష పడింది. దీనిపై నేడు విచారణ జరిపిన విశాఖ జిల్లా పోక్సో కోర్టు భార్గవ్‌కి 20 ఏండ్ల కఠిన కారాగార శిక్షతో పాటు బాధిత బాలికకు రూ.4 లక్షల పరిహారం ఇవ్వాలంటూ తీర్పును వెల్లడించింది. టిక్‌టాక్‌లో కామెడీ వీడియోలు చేస్తూ ఫేమస్ అయ్యాడు భార్గవ్. అనంతరం ఫన్ బకెట్ అంటూ యూట్యూబ్‌లో ఫన్ వీడియోలు చేస్తూ గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే సోషల్ మీడియాలో వీడియోలు తీసే క్రమంలో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీంతో ఆ బాలిక గర్భం దాల్చింది. అయితే ఈ విషయంపై బాలిక తల్లి 2021లో పెందుర్తి పోలీసులను ఆశ్రయించింది. దీంతో భార్గవ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. గత నాలుగు ఏండ్లుగా విశాఖ సిటీ దిశ ఏసిపి ప్రేమ్ కాజల్ ఆధ్వర్యంలో ఈ కేసు విచారణ కొనసాగగా.. బాలికను భార్గవ్.. చెల్లి పేరుతో లో బర్చుకొని గర్భవతిని చేసినట్లు తేలింది. దీంతో నేడు విశాఖ పోక్సో కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.



క్రీడా వార్తలు | SPORTS NEWS




# కౌంటీల్లో కోహ్లీ!

**ఢిల్లీ:** ఇటీవల పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దేశవాళీలో ఆడాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. సుమారు పదేండ్లుగా దేశవాళీ వైపు కన్నెత్తి చూడని కోహ్లీ.. ఈ ఏడాది ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు మాత్రం తన మనసు మార్చుకున్నట్టు తెలుస్తోంది. కానీ భారత్‌లో కాకుండా ఇంగ్లండ్ కౌంటీలలో ఆడాలని విరాట్ నిశ్చయించుకున్నట్టు సమాచారం. జూన్ 20 నుంచి మొదలుకాబోయే టెస్టు సిరీస్‌కు ముందు కోహ్లీ.. కౌంటీలు ఆడనున్నాడని తెలుస్తోంది. ఒకవేళ ఐపీఎల్-2025లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ప్లేఆఫ్స్‌కు వెళ్తే అతడు కనీసం రెండు వారాల పాటు అయినా కౌంటీలు ఆడతాడని, లీగ్ దశలోనే వెనుదిరిగితే సుమారు నెల రోజుల పాటు కౌంటీలకు కేటాయించనున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఒకవేళ కోహ్లీ గనక కౌంటీలలో ఆడితే ఇంగ్లండ్ పరిస్థితులకు అలవాటు పడేందుకు అవి అతడికి ఎంతగానో ఉపయోగపడతాయి.

నాపై విషప్రయోగం

# జరిగింది

## జోకోవిచ్



**మెల్‌బోర్న్:** టెన్నిస్ స్టార్ నోవాక్ జోకోవిచ్సంచలన ఆరోపణ చేశారు. తనపై విషప్రయోగం జరిగినట్లు పేర్కొన్నాడు. 2022లో మెల్‌బోర్న్‌లోని ఓ హోటల్‌లో తనకు విషపూరిత ఆహారం ఇచ్చినట్లు చెప్పాడు. సీసం, పాదరసం కలిసి ఉన్న ఆహారాన్ని ఇచ్చి తనను ఇబ్బందిపెట్టినట్లు తెలిపారు. కోవిడ్ వ్యాక్సిన్ వేసుకోని కారణంగా.. ఆ ఏడాది ఆస్ట్రేలియా నుంచి అతన్ని డిపోర్ట్ చేసిన విషయం తెలిసిందే. మాజీ నెంబర్ వన్ ప్లేయర్ జోకోవిచ్ వీసాను రద్దు చేసి అతన్ని ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఆడకుండా వెనక్కి పంపించేశారు. అయితే ఆ ఏడాది జరిగిన ఘటన గురించి తాజాగా జీక్యూ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించాడు. కోవిడ్ టీకా వేసుకోని కారణంగా.. మెల్‌బోర్న్ హోటల్‌లో తనను నిర్బంధించారని, ఆ సమయంలో తనకు ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నం అయ్యాయని, మెల్‌బోర్న్ హోటల్‌లో తనకు ఇచ్చిన ఆహారంలో కలుషితం ఉన్నట్లు గుర్తించానన్నాడు. సెర్బియాకు తిరిగి వచ్చిన తర్వాత కొన్ని గుర్తించానని, కానీ ఆ విషయాన్ని పబ్లిక్‌గా చెప్పలేదని, ఎందుకంటే తన శరీరంలో అధిక స్థాయిలో ఖనిజం ఉన్నట్లు గుర్తించానన్నాడు. తన బాడీలో అధిక మోతాదులో లెడ్, మెర్క్యూరీ ఉన్నట్లు తెలిపాడు. విషపూరిత ఆహారాన్ని ఇచ్చారా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. అదొక్కటే మార్గంగా కనిపిస్తున్నట్లు అతను చెప్పాడు. 24 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన జోకోవిచ్.. ఈ ఏడాది జరిగే ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పాల్గొననున్నాడు. ఆదివారం నుంచి ఆ టోర్నీ జరగనున్నది. 11వ సారి అతను ఈ టోర్నీలో పాల్గొంటున్నాడు. 2022 ఆస్ట్రేలియా వివాదం తన కెరీర్‌ను ఇబ్బంది పెట్టినా.. ఆస్ట్రేలియా ప్రజల పట్ల తనకు ఎటువంటి ద్వేషభావం లేదన్నాడు. తానేమీ వ్యాక్సిన్‌ను అనుకూలం కాదు అని, వ్యాక్సిన్‌కు వ్యతిరేకం కూడా కాదు అని, కానీ శరీరానికి తగిన వాటిని తీసుకునే హక్కు తనకు ఉందని, ఆ అంశంలో మరొకరి ప్రోద్భలం అవసరం లేదన్నాడు.

# హిందీ జాతీయ భాష కాదు : రవిచంద్రన్ అశ్విన్



భారత దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న అశ్విన్.. హిందీ జాతీయ భాష కాదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. తమిళనాడు రాజధాని చెన్నైలోని ఓ ప్రైవేటు కళాశాల స్నాతకోత్సవానికి అశ్విన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. ఇంగ్లీష్, తమిళ్, హిందీ భాషల గురించి విద్యార్థులను ప్రశ్నించారు. అయితే, హిందీ భాష గురించి ఒకరిద్దరి నుంచి మాత్రమే సమాధానం వచ్చింది. దీనిపై స్పందించిన క్రికెటర్.. 'హిందీ అధికారిక భాష మాత్రమే. జాతీయ భాష కాదు' అంటూ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. కాగా, రవిచంద్రన్ అశ్విన్ ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో భాగంగా బ్రిస్బేన్‌లో జరిగిన మూడవ టెస్టు చివరి రోజు అశ్విన్ తన రిటైర్మెంట్ ప్రకటించేశాడు. టెస్టు కెరీర్‌లో అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు అశ్విన్. అతను 106 టెస్టుల్లో 24 యావరేజ్‌లో 537 వికెట్లు తీసుకున్నాడు. అనిల్ కుంబ్లే తర్వాత రెండో స్థానంలో ఉన్నాడతను. కుంబ్లే 132 టెస్టుల్లో 619 వికెట్లు తీసిన విషయం తెలిసిందే. రికార్డు స్థాయిలో అశ్విన్ 11 సార్లు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. మేటి స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్‌తో సమానంగా నిలిచాడు.

# కావచ్చు.. కాకపోవచ్చు..

## విడాకులపై స్పందించిన చాహల్

**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్.. తన భార్య ధనశ్రీవర్మతో విడాకులపై వస్తున్న వార్తలపై ఎట్టకేలకు స్పందించాడు. గురువారం తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొస్తూ విడాకులు కావచ్చు.. కాకపోవచ్చు అంటూ పేర్కొన్నాడు. 'మీ మద్దతు లేకుండా నేను ఇప్పుడు ఈ స్థాయిలో ఉండే వాడిని కాదు. క్లిష్ట సమయాల్లో మీరు నా పట్ల చూపించిన అభిమానం మరువలేనిది. శం కోసం, జట్టు కోసం, అభిమానుల కోసం ఇంకా ఆడుతాను. ప్లేయర్‌గా గర్వపడుతున్నాను. ఇటీవల నా వ్యక్తిగత విషయాలపై సోషల్‌మీడియాలో రకరకాలుగా పోస్టులు వచ్చాయి. అవి నిజం కావచ్చు, కాకపోవచ్చు. మా కుటుంబ విషయాల్లో కలుగజేసుకోవద్దని మిమ్మల్నికోరుకుంటున్నాను' అని వివరించాడు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com